


ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక




ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:287 బుధవారం 10-12-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

# రెవెన్యూ సేవలు మరింత సులభం

- రియల్‌టైమ్‌లో పట్టాదారు పాస్ పుస్తకాల ఆటో మ్యుటేషన్
- 2027 డిసెంబర్ నాటికి భూముల రీసర్వే పూర్తి కావాలి
- రెవెన్యూ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం



3

**అమరావతి, డిసెంబర్ 9 (లక్ష్యం ప్రతినిధి) :** రాష్ట్రంలో రెవెన్యూ సేవలు మరింత సులభతరం కావాలని, చిక్కుముడులు లేకుండా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పట్టాదారు పాస్ పుస్తకాలు సహా అన్నింటా రియల్ టైమ్‌లో ఆటో మ్యుటేషన్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ అయిన వెంటనే ఆటోమ్యూటేషన్ జరిగేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. పట్టాదారు పాస్ పుస్తకం కోసం భూ యజమానులు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని, రెవెన్యూ శాఖలో ఏడాదిలోగా పూర్తి ప్రక్షాళన జరగాలని స్పష్టం చేశారు. దీనిపై ప్రతీనెలా సమీక్షిస్తానని ముఖ్యమంత్రి వెల్లడించారు. సచివాలయంలో రెవెన్యూ శాఖపై ముఖ్యమంత్రి మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశానికి రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, సీసీఎల్ఏ అధికారులు హాజరయ్యారు. పీజీఆర్ఎస్‌లో మ్యుటేషన్, పట్టాదారు పాస్ పుస్తకాలకు సంబంధించి 1,97,915 ఫిర్యాదులు వచ్చాయని సమావేశంలో అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ల్యాండ్ నేచర్, క్లాసిఫికేషన్ సంబంధిత వివాదాల దరఖాస్తులు 1,00,835, రీసర్వే అనంతరం భూమి తగ్గిందని వచ్చిన పీజీఆర్ఎస్ దరఖాస్తులు 1,00,295, జాయింట్ ఎల్‌పీఎంలపై 2,40,479 ఫిర్యాదులు నమోదైనట్టు వివరించారు.

## ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులే లక్ష్యంగా నారా లోకేష్ అమెరికా పర్యటన

## డల్లాస్‌లో వరుస భేటీలతో బిజీబిజీగా మంత్రి లోకేష్

3



## మానసిక స్థితి బాలేని బాలికకు మంత్రి సుభాష్ ఆర్థిక సాయం



2

## మిర్చి పంటలో తెగుళ్లపై అత్యవసర చర్యలు ప్రారంభించండి



2

## విద్యార్థుల ప్రవర్తనను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నిరంతరం గమనించాలి

- ప్రతి జిల్లాలో మాక్ అసెంబ్లీకి చర్యలు
- మంత్రి కందుల దుర్గేష్
- ప్రభుత్వంతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటాం
- బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేద్దామని మంత్రి పిలుపు
- విజయవాడ సిద్ధార్థ కాలేజీలో జరిగిన అమరావతి బాలోత్సవంలో పాల్గొన్న మంత్రి కందుల

**విజయవాడ, డిసెంబర్ 9 (లక్ష్యం ప్రతినిధి) :** ప్రభుత్వంతో చర్చించి రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక మాక్ అసెంబ్లీ జరిగేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం విజయవాడలోని సిద్ధార్థ కళాశాలలో జరిగిన "అమరావతి బాలోత్సవం"లో సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు నిర్వహిస్తున్న వ్యాసరచన, వక్తృత్వ, నృత్య, నాట్య, డ్రాయింగ్ పోటీలను స్వయంగా పరిశీలించారు. కాంతార, భరతమాత, రాణి రుద్రమదేవి, రైతు వేషంలోని చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను ఉత్సాహపరిచేలా ప్రసంగించారు. ఈ సందర్భంగా వేలాది మంది విద్యార్థులతో అమరావతి బాలోత్సవాన్ని అద్భుతంగా నిర్వహించిన నిర్వాహకులను మంత్రి దుర్గేష్ ప్రశంసించారు. ఈ సందర్భంగా బాలోత్సవ కార్యక్రమాలకు ప్రభుత్వం తరఫున ప్రోత్సాహం అందించేందుకు వారధిగా పని చేస్తానని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ "మంచి గాలి కోసం, మంచి జీవితం కోసం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం"అనే



2

నినాదంతో ఈ ఏడాది అమరావతి బాలోత్సవం.. 8వ పిల్లల పండుగ నిర్వహించడం శుభ పరిణామమన్నారు. డిసెంబర్ 9 నుండి 11వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ అమరావతి బాలోత్సవం విజయవంతం అవ్వాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానన్నారు. అమరావతి బాలోత్సవం అద్భుత కార్యక్రమమని, ఇందులో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. పిల్లల ఆకాంక్షలకు ఆంక్షలు విధిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో చిన్నారుల్లో సృజనాత్మకత, వ్యక్తిత్వ వికాసానికి, విద్యా ప్రగతికి, విద్యార్థుల్లో ప్రతిభా పాఠవాలను వెలికితీసేందుకు, నైతికత పెంపొందించేందుకు బాలోత్సవాలు దోహదపడుతాయని తెలిపారు. నిత్యం తరగతి గదిలో సిలబస్, పరీక్షలు, మార్కులు ఇలా ఒత్తిడితో ఉండే విద్యార్థులకు చదువుతో పాటు ఇతర అంశాల్లో వారి ప్రతిభను పరీక్షించేందుకు ఇలాంటి వేడుకలు నిర్వహించడం మంచి నిర్ణయం అని పేర్కొన్నారు. వారి శక్తి సామర్థ్యాలు, ప్రతిభను పరీక్షించే వేదికగా బాలోత్సవ వేడుకలు నిలుస్తాయనడంలో అతిశయోక్తి లేదన్నారు. పిల్లల అభిరుచులు తెలుసుకొని తదనుగుణంగా ఉపాధ్యాయులు సైతం తమ బోధనా శైలిని మార్చుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. పిల్లల్లోని ఆసక్తిని తల్లిదండ్రులు గుర్తించి ప్రోత్సహించాలని కోరారు.

## కామాందుడు కాటికి పోయేో వరకూ కఠిన శిక్ష

● పాడె ఎక్కాల్సిన వయసులో కామ పిచ్చి.. ● సొంత మనుమరాలిపై తాత అఘాయిత్యం... ● 20 సంవత్సరాల కఠిన కారగార శిక్ష విధించిన కోర్టు...

**విజయనగరం, డిసెంబర్ 9 (లక్ష్యం ప్రతినిధి) :** విజయనగరం జిల్లా గాజులరేగలో చోటుచేసుకున్న అమానుష ఘటన పై పోక్సో ప్రత్యేక కోర్టు కీలక తీర్పును వెలువరించింది. తన సొంత మనవరాలిపై దారుణంగా లైంగిక దాడికి పాల్పడ్డ నిందితుడు బొండపల్లి సత్యారావు (59)కి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షను విధించింది. అంతేకాకుండా ఐదు వేల రూపాయల జరిమానాను కూడా విధించింది. బాధిత బాలిక పునరావాసం కోసం ఐదు లక్షల పరిహారాన్ని ప్రకటించింది. విజయనగరం జిల్లాలో జరిగిన ఈ దారుణ ఘటన ఆగస్టు 18, 2025న వెలుగులోకి వచ్చింది. తన తాత సత్యారావు మృగంలా మారి చేసిన అఘాయిత్యం గురించి.. బాలిక తెలిసి తెలియని మాటలతో తల్లికి తెలియజేసింది. దీంతో వెంటనే నిందితుని పై బాలిక తల్లి మహిళా పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. మహిళా పోలీసు స్టేషన్ ఎస్ ఐ జి. శిరీష పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేసి, డిఎస్పీ ఆర్. గోవిందరావు పర్యవేక్షణలో దర్యాప్తు పూర్తి చేశారు. అనంతరం నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. కేసుకు సంబంధించి కోర్టులో ఫోక్సో న్యాయస్థానం పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఖజానా రావు బలమైన వాదనలు వినిపించడంతో నిందితుడికి శిక్ష ఖరారు చేసింది న్యాయస్థానం. ఈ తీర్పు రాష్ట్రవ్యాప్తంగా బాలల పై జరిగే నేరాలకు కఠిన హెచ్చరికగా నిలుస్తుందని అన్నారు జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్. అయితే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కఠినంగా వ్యవహరిస్తామని తెలియజేశారు. నిందితుల పై చర్యలు తీసుకోవడమే కాకుండా చిన్నారులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

# ఘనంగా రెండవ రోజు

## తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ -2047

- 2036 ఒలంపిక్స్ లో అధిక పథకాల లక్ష్యం గా సాగుతున్న తెలంగాణ
- తెలంగాణ ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ సదస్సులో మంత్రి వాకిటి శ్రీహరి

**హైదరాబాద్ (ఫ్యూచర్ సిటీ), డిసెంబర్ 9 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ -2047 లో భాగంగా తెలంగాణ ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ సదస్సు లో రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడుతూ... రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడా విధానంలో సంస్కరణలు తీసుకొస్తూ క్రీడా పాలసీని ప్రకటించడం జరిగిందని తెలిపారు. 2036



3

ఒలంపిక్స్ లో, అంతర్జాతీయ స్థాయి పోటీలో తెలంగాణ క్రీడాకారుల ప్రాతినిధ్యం పెంచే లక్ష్యంగా పాలసీని అమలు చేస్తున్నామని తెలిపారు.

## రాజధాని రైతుల ప్లాట్లలో ఏడాదిలో కనీస మౌలిక వసతుల కల్పన

- 13 జోన్లలో ప్లాట్ల అభివృద్ధికి 23,645 కోట్లతో పనులు
- కరకట్ట ప్రయాణానికి స్వస్తి...రెండు నెలల్లో సీడ్ యాక్సిస్ రోడ్డు పూర్తిగా అందుబాటులోకి
- ప్రాజెక్ట్ లకు అవసరం మేరకు ల్యాండ్ పూలింగ్ చేపడతాం
- రైతులు ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ముందుకు రావాలి

**అమరావతిలో పర్యటన అనంతరం మీడియాతో మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ**

**అమరావతి, డిసెంబర్ 9 (లక్ష్యం ప్రతినిధి) :** రాజధాని రైతులకు కేటాయించిన ప్లాట్లలో మౌలిక వసతుల పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి నారాయణ చెప్పారు..ఏడాదిలోగా మౌలిక వసతుల కల్పన పూర్తవుతుందని తెలిపారు..రాజధానిలో జరుగుతున్న రోడ్ల నిర్మాణాలు,రైతుల ప్లాట్ల అభివృద్ధి పనులను అధికారులు,ఇంజినీర్లతో కలిసి మంత్రి నారాయణ పరిశీలించారు.సీడ్ యాక్సిస్ రోడ్డు పెండింగ్ నిర్మాణ పనులు,గుంటూరు ఛానల్ పై మంగళగిరి రోడ్లును సీడ్ యాక్సిస్ రోడ్డుతో కలిపేలా నిర్మిస్తున్న స్టీల్ బ్రిడ్జి పనులను మంత్రి పరిశీలించారు...ఆ తర్వాత రాజధానిలోని వివిధ



2

జోన్లలో జరుగుతున్నపనులను పరిశీలించిన తర్వాత మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.

రైతుల ప్లాట్లలో ఏడాదిలో మౌలిక వసతుల కల్పన

రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు ఇప్పటికే ప్లాట్ల కేటాయింపు తుది దశకు చేరుకుంది..మొత్తం 29 గ్రామాల రైతులకు ఎల్పీఎస్ లే అవుట్ లను 13 జోన్లుగా విభజించి అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు...ఆయా జోన్లలో ఇటీవల వర్షాలకు పెరిగిన జంగిల్ ను క్లియర్ చేయించడంతో పాటు ఆయా ప్లాట్లలో మౌలిక వసతుల కల్పన వేగంగా జరుగుతుందన్నారు.ఏడాదిలోగా డ్రైనేజిలు,రోడ్లు,ఇతర మౌలిక సదుపాయాల కల్పన పూర్తి అవుతుంది..

## పోలవరం ప్రాజెక్ట్ గ్యాప్-2 లో రాతిపనులకు శ్రీకారం

- పనులు ప్రారంభానికి ముందు పూజలు నిర్వహించిన ఎంఈఐఎల్, జలవనరుల శాఖ అధికారులు

**పోలవరం (పశ్చిమగోదావరి జిల్లా), డిసెంబర్ 9 (లక్ష్యం ప్రతినిధి) :** పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ లో గ్యాప్%-%2 నిర్మాణ కార్యకలాపాలు మరింత వేగం పుంజుకున్నాయి. మంగళవారం గ్యాప్%-%2 ఎగువ ప్రాంతంలో రాళ్లు పరిచే పనులకు శాస్త్రోక్తంగా పూజలు చేసి శ్రీకారం చుట్టారు. జలవనరుల శాఖ అధికారులు, మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఈఐఎల్) ప్రతినిధులు ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతంలో పూజలు నిర్వహించి పనులను అధికారికంగా ప్రారంభించారు. ఇప్పటికే గ్యాప్%-%2 దిగువ ప్రాంతంలో భూమిని పటిష్టపరిచిన అనంతరం రాళ్లు పరిచే ప్రక్రియ కొనసాగుతోంది. మంగళవారం నిర్వహించిన పూజ అనంతరం గ్యాప్%-%2 ఎగువ భాగంలో కూడా రాళ్లు పరిచే పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జలవనరుల శాఖ డీఈఈలు డి. శ్రీనివాస్, వెంకటరమణ, ప్రేమ్ చంద్ఎం, ఈఐఎల్ జనరల్ మేనేజర్ ఏ. గంగాధర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులు వేగవంతంగా సాగుతున్నాయని తెలిపారు. నిర్ణీత గడువులో ప్రాజెక్టు పూర్తిచేయడానికి పూర్తిస్థాయి ప్రణాళికతో నిర్మాణ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. గ్యాప్%-%2 ఎగువ ప్రాంతంలో భూమి పటిష్టపరచడం, రాళ్లు పరచడం ప్రారంభించామని వారు చెప్పారు. అలాగే డయాఫ్రామ్ వాల్ ఎగువ, దిగువ వైపుల మట్టినింపే పనులు కూడా ప్రస్తుతం జరుగుతున్నాయి అని వివరించారు. 2

## ఈ నెల 11నుంచి 25 వరకు "అటల్ సందేశ్ - మోదీ సుపరిపాలన" యాత్ర

● ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొనాలని నేతలకు సీఎం చంద్రబాబు పిలుపు ●ఎన్డీయే మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ముఖ్యమంత్రి టెలీకాన్ఫరెన్స్ ● వాజ్ పేయి స్ఫూర్తిని యువతలో నింపేలా అటల్ సందేశ్... మోదీ సుపరిపాలన యాత్ర తలపెట్టిన బీజేపీ 2

## అసైన్డ్ భూముల వివరాలను పునఃపరిశీలించండి

- ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం

అమరావతి : రెవెన్యూ శాఖపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.సచివాలయంలో నిర్వహించిన సమీక్షకు మంత్రి అనగాని సత్యప్రసాద్, సీసీఎల్ఏ అధికారులు హాజరయ్యారు. ఫ్రీ హోల్డ్‌లో ఉంచిన అసైన్డ్ భూములు, 22ఏ, రీ సర్వే, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు తదితర అంశాలపై సీఎం చర్చించారు. గత ప్రభుత్వ హయాంలో ఫ్రీ హోల్డ్‌లో ఉంచిన 5,74,908 ఎకరాల అసైన్డ్ భూముల వివరాలను పునఃపరిశీలించాలని అధికారులను సీఎం చంద్రబాబు 2

# మిర్చి పంటలో తెగుళ్లపై అత్యవసర చర్యలు ప్రారంభించండి

(మొదటిపేజీ తరువాయి )

అమరావతి/విజయవాడ, డిసెంబర్ 9 (లక్ష్యం ప్రతినిధి) : మిర్చి పంటపై విస్తృతంగా కనిపిస్తున్న నల్ల తామర పురుగు దాడిపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సీరియస్‌గా స్పందించారు. విజయవాడ క్యాంప్ కార్యాలయం నుండి ఉద్యానవన శాఖ డైరెక్టర్ డా. కే. శ్రీనివాసులతో ఫోన్ ద్వారా మాట్లాడిన మంత్రి, ప్రస్తుత పరిస్థితులపై పూర్తి నివేదికను వెంటనే అందించాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని, పురుగు ప్రభావం ఉన్న ప్రాంతాలకు శాస్త్రవేత్తలను వెంటనే క్షేత్రస్థాయికి పంపాలని మంత్రి స్పష్టం చేశారు. మందుల పిచికారీపై శాస్త్రీయ సూచనలు, సాంకేతిక సలహాలను రైతులకు అందించేందుకు ప్రత్యేక బృందాలు పని చేయాలని సూచించారు. 2021 నుంచి రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో మిరప పంటపై నల్ల తామర పురుగు దాడి జరుగుతుండటంతో, ఈ సమస్యపై గ్రామస్థాయి అవగాహన కార్యక్రమాలు, రైతు సేవా కేంద్రాల ద్వారా శిక్షణలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ఉద్యాన శాఖ సిబ్బందితో పాటు వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు క్షేత్ర సందర్శనలు చేపట్టి రైతులకు ప్రత్యక్ష మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా నివారణ చర్యలు, అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయని, ప్రత్యేక కార్యక్రమాలను ఇప్పటికే అమలు చేస్తున్నామని హార్టికల్చర్ డైరెక్టర్ మంత్రి అచ్చెన్నాయుడికి వివరించారు. రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం అత్యవసర చర్యలు తీసుకుంటుందని మంత్రి వెల్లడించారు.

**నివారణ మార్గాలు**

ఈ పురుగు నివారణకు డా వై.యస్.ఆర్ విశ్వ విద్యాలయం వారు సూచించిన సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలి. 1. వేసవిలో లోతు దుక్కులు చేసుకోవాలి. 2. ఎకరాకి 200 కేజీల వేప చెక్కను చివరి దుక్కులో వేసుకోవాలి. 3. సిఫారుసు చేసిన మోతదులోనే ఎరువులు వేసుకోవాలి. 4. పంట మార్పిడి చేయాలి. 5. పచ్చిరోట్ట పైరును వేసుకోవాలి. 6. రైతులు సామూహికంగా ఎకరానికి 40 నుంచి 50 నీలి రంగు జిగురు అట్టలను పెట్టుకోవాలి. 7. వేప సంబందిత పురుగు మందులైన వేప నూనే (10,000 పి.పి.యం.– 1 మి.లీ లీటరు నీటికి లేదా 1500 పి.పి.యం లేదా 3000 పి.పి.యం 2 మి.లీ. 1 లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. 8. సిఫారుసు చేసిన పురుగు మందులైన బ్రోఫ్లనిలైడ్ 20 ఎస్.సి. 34 మి.లీ., లేదా ఫ్లక్సామెటామైడ్ 20 ఈ.సి. 160 మి.లీ., లేదా ఫిప్రానిల్ 80% డబ్ల్యు .జి. 40 గ్రా., లేదా స్పైరో టెట్రామాట 15.30% ఓ.డి. 200 మి.లీ. చొప్పున 1 ఎకరానికి పిచికారి చేయాలి. వాడిన పురుగు మందునే మరల వాడకుండా మార్చి మార్చి పిచికారి చేయాలి. విచక్షణా రహితంగా తక్కువ వ్యవధిలో సిఫారుసు చేయని పురుగు మందులను వాడరాదని ఉద్యానవన శాఖ డైరెక్టర్ శ్రీనివాసులు తెలిపారు.

# రాజధాని రైతుల ప్లాట్లలో ఏడాదిలో కనీస మౌలిక వసతుల కల్పన





(మొదటిపేజీ తరువాయి )ఆ తర్వాత మరో ఏడాదిన్నరలోగా రోడ్ల నిర్మాణాలు కూడా పూర్తవుతాయి...ఒక ఏడాది తర్వాత ఆయా ప్లాట్లు వినియోగించుకునేలా పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి చెప్పారు...ఒక్క జోన్ మినహా మిగతా జోన్లలో రోడ్ నెట్ వర్క్,తుపాను నీటి కాలువలు,మురుగునీటి నెట్ వర్క్,డ్రింకింగ్ వాటర్,ఎస్టీపీలు,వంతెనల నిర్మాణం కోసం మొత్తం 23,4645.56 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు..రైతులకు బ్యాంక్ లోన్ ల జారీపై బ్యాంకర్లతో సీఎం మాట్లాడుతున్నారని మంత్రి చెప్పారు.

**కరకట్టతో పనిలేదు....త్వరలో సీడ్ యాక్సిస్ రోడ్డుతోనే రాజధానిలోకి ఎంట్రీ**

ప్రస్తుతం విజయవాడ నుంచి అమరావతి రాజధానిలోకి వెళ్లాలంటే ప్రకాశం బ్యారేజి దిగువన కొండవీటి వాగు పంపింగ్ స్టేషన్ నుంచి కరకట్ట మీదుగా సీడ్ యాక్సిస్ రోడ్డులోకి వెళ్లాల్సి వస్తుంది..ప్రస్తుతం సీడ్ యాక్సిస్ రోడ్డు పెండింగ్ పనులు వేగంగా జరుగుతున్నాయి..ఈ నెలాఖరునాటికి సీడ్ యాక్సిస్ రోడ్డును మరికొంతమేర అందుబాటులోకి తీసుకువచ్చి కరకట్ట ప్రయాణం తగ్గిస్తాం...ఇక ప్రకాశం బ్యారేజి నుంచి ఉండవల్లి సెంటర్ కు మధ్యలో సీడ్ యాక్సిస్ రోడ్డును కనెక్ట్ చేసేలా గుంటూరు ఛానల్ పై స్టీల్ బ్రిడ్జి నిర్మాణం వేగంగా జరుగుతుంది...వచ్చే ఫిబ్రవరి 15 నాటికి ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే అసలు కరకట్టతో సంబంధం లేకుండానే రాజధానిలోకి నేరుగా వెళ్లిపోవచ్చని మంత్రి నారాయణ చెప్పారు...అటు విజయవాడతో పాటు ఇటు తాడేపల్లి,మంగళగిరి నుంచి వచ్చే వారికి రాజధానిలోకి వెళ్లడం సులభం అవుతుందన్నారు మంత్రి.

**ప్రాజెక్టులకు అవసరం మేరకు భూసమీకరణ చేపడతాం**

రాజధానిలో ఇన్నర్ రింగ్ రోడ్డు,రైల్వే స్టేషన్,రైల్వే ట్రాక్,స్పోర్ట్ సిటీ కోసం భూసమీకరణ చేపడుతున్నాం.ఇంకా వేరే ప్రాజెక్ట్ లు చేపట్టే సమయంలో సంబంధిత ప్రాజెక్ట్ కు అవసరమైన భూసమీకరణ చేస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేసారు.

**ప్లాట్ల రిజిస్ట్రేషన్ కు రైతులు ముందుకు రావాలి**

రాజధానికి భూములిచ్చిన 29,233 మంది రైతులకు 69,421 ప్లాట్లు కేటాయించాం...వీటిలో ఇప్పటివరకు 27,105 మంది రైతులకు కేటాయించిన 61,753 ప్లాట్ల రిజిస్ట్రేషన్ పూర్తయింది...ఇంకా కేవలం 2128 మంది రైతులకు చెందిన 7668 ప్లాట్లు మాత్రమే రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంది...అయితే వివిధ కారణాలతో రైతులు రిజిస్ట్రేషన్ ను పెండింగ్ పెడుతున్నట్లు మంత్రి తెలిపారు...పెండింగ్ రిజిస్ట్రేషన్ లకు సంబంధించి రైతులకు ఫోన్ చేసి సమాచారం ఇస్తున్నామన్నారు...వీటిలో 372 మంది రైతులు స్పందించడం లేదని....450 మంది రైతులకు సంబంధించిన 1891 ప్లాట్లు వివాదాల్లో ఉన్నాయన్నారు...ఇక స్థానికంగా లేకపోవడం,ఎన్ ఆర్ ఐ ల కు చెందినవి 436 ప్లాట్లు,చనిపోయిన వారికి సంబంధించి అవసరమైన పత్రాలు పత్రాలు సమర్పించకపోవడంతో 635 ప్లాట్లు రిజిస్ట్రేషన్ పెండింగ్ లో ఉన్నట్లు మంత్రి నారాయణ చెప్పారు..లంక భూములు ఇచ్చిన రైతుల్లో 147 మందికి 272 ప్లాట్లు రిజిస్ట్రేషన్ పెండింగ్ లో ఉన్నట్లు మంత్రి నారాయణ తెలిపారు..రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్ జరిగేలా చర్యలు తీసుకున్నామన్నారు.మిగిలిపోయిన లంక భూములు, అసైన్డ్ భూములకు సంబంధించిన సమస్యలపై వచ్చే కేబినెట్ లో చర్చించి పరిష్కరిస్తామని మంత్రి నారాయణ తెలిపారు. ఈ పర్యటనలో మంత్రి నారాయణ వెంట అమరావతి డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ శ్రీమతి లక్ష్మీ పార్ధసారధి,సీఆర్డీఏ ఇంజినీర్ ఇన్ చీఫ్ గోపాల కృష్ణా రెడ్డి,ఏడీసీ చీఫ్ ఇంజినీర్ ధనుంజయ్,ఇతర ఇంజినీర్లు,కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మానసిక స్థితి బాలేని బాలికకు మంత్రి సుభాష్ ఆర్థిక సాయం

**(మొదటిపేజీ తరువాయి )అమలాపురం, డిసెంబర్ 9 (లక్ష్యం ప్రతినిధి) :**

అంగవైకల్యంతో పాటు మానసిక స్థితి సక్రమంగా లేని ఒక బాలికకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మానవతా దృక్పథంతో రూ.15 వేలు ఆర్థిక సహాయం అందించారు. వివరాల్లోకి వెళితే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజవర్గం రంగాపురం గ్రామంకు చెందిన యనమదల పార్వతి కుమార్తె యనమదల సబిత గౌరీ (12 సంవత్సరాలు) అంగవైకల్యంతో పాటు, మానసిక స్థితి సక్రమంగా లేదు. ఆ బాలిక ఆరోగ్య పరిస్థితి, కుటుంబ ఆర్థిక పరిస్థితిని మంత్రి సుభాష్ సృష్టికి స్థానిక నాయకులు తీసుకువచ్చారు. ఆ బాలిక దయనీయ స్థితిని చూసి చలించిన మంత్రి సుభాష్ తక్షణ సహాయంగా రూ. 15 వేలు చెక్కును అందించారు.అలాగే సబిత గౌరీ కు మెరుగైన వైద్యం అందేలా సహకరిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. బాలిక సమస్య పట్ల వెంటనే స్పందించి సహాయం చేసిన మంత్రి సుభాస్ మానవత్వానికి పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థుల ప్రవర్తనను ఉపాధ్యాయులు,

# తల్లిదండ్రులు నిరంతరం గమనించాలి

(మొదటిపేజీ తరువాయి )

ప్రతి విద్యార్థికి చదువులతో పాటు కళలు, క్రీడలు, ఇతర అంశాల్లో ప్రావీణ్యం ఉంటుందని, తల్లిదండ్రులు తమ ఇష్టాలను పిల్లలపై రుద్దకుండా వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల నడవడికను, వ్యవహార శైలిని, ఆలోచన ధోరణిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నిరంతరం గమనించాలని పేర్కొన్నారు. పిల్లల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసినప్పుడే సమగ్ర వ్యక్తిత్వ వికాసం బయట పడుతుందని తెలిపారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే అందరి లక్ష్యం కావాలన్నారు. ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణకు పాటుపడదామని పిలుపునిచ్చారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధే ధ్యేయంగా, విలువలతో కూడిన విద్యే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, విద్యాశాఖ వినూత్న ఆలోచనలు, విప్లవాత్మక మార్పులతో ముందుకు వెళ్తోందని మంత్రి కందుల దుర్గేష్ వివరించారు.. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అద్భుత ఆలోచనల నుండి పుట్టిన మాక్ అసెంబ్లీ ఎలా జరిగిందో అందరూ చూశారని, విద్యార్థులకు ప్రజాస్వామ్య ప్రక్రియలు, శాసనసభ పనితీరుపై ప్రత్యక్ష అనుభవాన్ని కల్పించడం, రాజ్యాంగ విలువలు, ప్రభుత్వ కార్యకలాపాలపై అవగాహన పెంచడం, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మాక్ అసెంబ్లీ నిర్వహించి విజయం సాధించడం గొప్ప విషయమన్నారు. విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించేందుకు పదో తరగతి, ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థినీ విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ పేరుతో సత్కరిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాల ద్వారా ప్రభుత్వం విద్యార్థులకు సరైన దిశానిర్దేశం చేస్తుండటం గొప్ప పరిణామమన్నారు. తద్వారా విద్యార్థుల బలాలు, బలహీనతలు తెలుస్తాయని, . దాని వల్ల వారిని మంచి మార్గంలో నడిపించేందుకు వీలవుతుందన్నారు.. అంతేకాదు






బడి పరిస్థితులు, సమస్యలు అర్ధమవుతాయని, వాటిని ఆధునికీకరించేందుకు అవకాశం దొరుకుతుందన్నారు.. చాగంటి కోటేశ్వరావు లాంటి మహానుభావుడితో నైతిక విలువలపై పాఠ్యాంశాలు నేర్పిస్తుండటం గర్వించే అంశమన్నారు. దేశంలోనే విద్యా రంగాన్ని నెంబర్ వన్ గా చేయాలన్న సత్సంకల్పంతో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పనిచేస్తున్నారని తెలిపారు. ఏ రంగంలోనైనా నాయకత్వ లక్షణాలు అంది పుచ్చుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులే ఈ దేశ భవిష్యత్తుకు పునాది అని, విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని అంతరి దుర్గేష్ అన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, విజన్ తో ముందుకు వెళ్తేనే అద్భుతాలు సృష్టించగలమని, ఈ క్రమంలో విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఆటపాటలతో, ప్రయోగాలతో కూడిన విద్యా విధానం మంచిదని ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత బయట పడుతుందన్నారు.

## పోలవరం ప్రాజెక్ట్ గ్యాప్-2 లో

# రాతిపనులకు శ్రీకారం



(మొదటిపేజీ తరువాయి )

గ్యాప్%-%1 లో కూడా నిర్ణీత షెడ్యూల్ ప్రకారం పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.

**(అమరావతి – సచివాలయం)**

**జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు :** గోదావరి డెల్టా ముంపు, ఇరిగేషన్ సమస్యల పై జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్షించారు. హాజరైన ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహామూర్తి, గోదావరి డెల్టా సిస్టమ్ సిఈ, ఎస్ఈ, ఈఈలు, ఏజెన్సీ ప్రతినిధులు మరియు ఇతర ఉన్నతాధికారులు. గోదావరి డెల్టా లైడార్ సర్వే కోసం 13.4 కోట్లు మంజూరు చేశాం. ఈ డిసెంబర్ కు గోదావరి జిల్లాల్లో ముంపు సమస్య మరియు లాకులు, గేట్లు మరమ్మత్తు లకు సమగ్ర డిపిఆర్ తయారు చేయాలని ఏజెన్సీ కి ఆదేశం. 150 ఏళ్ళలో ఎప్పుడూ జరగనంత నష్టం గోదావరి డెల్టాకు జగన్ హాయాంలో జరిగింది. జగన్ గోదావరి డెల్టా ఆధునీకరణ పనులు అర్ధాంతరంగా నిలిపేసి, డెల్టా ఆధునీకరణకు సైంధవుడిలా అడ్డుపడ్డాడు. నిధులున్నా కాలువలు, డ్రైన్లలో తట్టమట్టి తీయకపోగా, లాకులు,షట్టర్లకు కనీసం గ్రీజు పెట్టడానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. ధవళేశ్వరం బ్యారేజ్ కు కొత్త గేట్లు ఏర్పాటు చేయడానికి సిఎం చంద్రబాబు రూ.150 కోట్లు నిధులు కేటాయించామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.



# ఈ నెల 11నుంచి 25 వరకు

## "అటల్ సందేశ్ - మోదీ సుపరిపాలన" యాత్ర

(మొదటిపేజీ తరువాయి )

- ఈ నెల 11వ తేదీ నుంచి 25వ వరకు చేపట్టే ఈ యాత్రలో 3 పార్టీల నేతలు పాల్గొనాలి.
- రాజకీయ భీష్మునిగా భావించే అటల్ జీ శతజయంతి ఉత్సవాలు జరుపుకోవడం సంతోషం.
- దేశంలో సుపరిపాలనకు వాజ్‌పేయ్ నాంది పలికారు. ఆయన తీసుకొచ్చిన పాలసీలు దేశాభివృద్ధికి మంచి పునాదిని వేశాయి.
- వాజ్ పేయి అజాత శత్రువు, ప్రతి భారతీయుడు గర్వపడే నాయకత్వాన్ని దేశానికి ఇచ్చారు.
- ఒక సాధారణ కుటుంబంలో జన్మించిన వాజ్ పేయి కష్టంతో ఎదిగి దేశానికి నాయకత్వం వహించారు
- 9 సార్లు లోక్‌సభకు, 2 సార్లు రాజ్యసభకు ఎన్నికయ్యారంటేనే ఆయన గొప్పతనం తెలుస్తోంది.
- 18 ఏళ్ల వయసులో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు.
- 1998లో పోఖ్రాన్%-%2 అణు పరీక్షలు జరిపి భారతదేశ శక్తి చాటారు...కార్గిల్ యుద్ధంతో శత్రువుకు తిరుగులేని సమాధానం ఇచ్చారు.
- వాజ్ పేయి హయాంలో వచ్చిన స్వర్ణ చతుర్భుజి హైవే ప్రాజెక్టు దేశ దశ దిశ మార్చింది.
- నాకు వ్యక్తిగతంగా కూడా ఆయనతో అనుబంధం ఉంది. రాష్ట్రాభివృద్ధిలో ఆయన నాడు ఎంతో సహాయం చేశారు. రాష్ట్రం కోసం ఏది అడిగినా కాదనేవారు కాదు.
- ప్రజలకు పనికొచ్చే పనులు ఏం చెప్పినా చేస్తారు. పాలసీల రూపకల్పన గురించి చాలా త్వరగా నిర్ణయం తీసుకుంటారు.
- టెలీ కమ్యునికేషన్ రంగం, విమానయాన రంగంలో సంస్కరణలకు నాంది పలికారు.
- సుపరిపాలన ఏ విధంగా ఉండాలో ఎన్టీఆర్, వాజ్ పేయ్ ను చూస్తే అర్థమవుతుంది.
- ఎన్టీఆర్ కూడా విశిష్టమైన వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి. పట్టుదల, అనునిత్యం మంచి చేయాలనే ఆలోచనతో ఉండేవారు. నాడు అణు పరీక్షలు అయినా, నేడు సింధూర్ అయినా, నాడు చతుర్భుజి అయినా నేడు సాగరమాల అయినా అవి ఎన్డీయే పాలనలో విజయవంతమైన కార్యక్రమాలు.
- ప్రధాని నరేంద్ర మోదీ కూడా దేశాన్ని 2047కు నెంబర్ వన్ చేసేందుకు పని చేస్తున్నారు.
- 2047 నాటికి ఇండియా, ఇండియన్స్ నెంబర్ స్థానానికి వెళ్తారు. యువతరానికి మోదీ ఒక స్ఫూర్తినిస్తున్నారు.
- వాజ్‌పేయ్ శతజయంతి కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొని విజయవంతం చేయాలి.
- "అటల్ సందేశ్ – మోదీ సుపరిపాలన" కార్యక్రమాన్ని విజయంతం చేయాలి.

## అసైన్డ్ భూముల వివరాలను

# పునఃపరిశీలించండి

(మొదటిపేజీ తరువాయి )

సమీవేశంలో ముఖ్యమంత్రి ఆదేశించిన పలు కీలక అంశాలు.

- పీజీఆర్ఎస్ సహా 22ఏ, ఫ్రీ హోల్డ్‌లో ఉంచిన అసైన్డ్ భూములు, రీ సర్వే, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు... తదితర అంశాలపై సమీక్ష
- హాజరైన రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, సీసీఎల్ఏ అధికారులు
- గత ఏడాది జూన్ 15 నుంచి ఈ ఏడాది డిసెంబర్ 1వ తేదీ వరకు వచ్చిన గ్రీవెన్సులు 5,28,217
- వీటిలో 4,55,189 గ్రీవెన్సులు పరిష్కరించగా, పరిశీలనలో మరో 73 వేల వరకు గ్రీవెన్సులు
- పాలనా సంస్కరణలతో ఈ ఏడాది జూన్ నుంచి వేగవంతమైన ఆటోమ్యూటేషన్ ప్రక్రియ
- జూన్ 2024 నుంచి ఇప్పటివరకు 22ఏ జాబితా నుంచి తప్పించాలని కోరుతూ దాఖలైన దరఖాస్తులు 6,846
- ఎక్స్ సర్వీస్‌మెన్, రాజకీయ బాధితులు, స్వాతంత్ర్య సమరయోధులు, 1954 కంటే ముందు అసైన్డ్ భూములు కలిగిన వాళ్ల భూములు 22ఏ నుంచి తొలిగింపు
- 6,693 గ్రామాల్లో పూర్తయిన రీసర్వే, వెబ్ ల్యాండ్ 2.0లో వివరాల నమోదు
- రీసర్వేలో ఎలాంటి తప్పులు, పొరపాట్లు జరగకుండా భూమి రికార్డుల అప్‌గ్రెడేషన్
- గత ప్రభుత్వ హయాంలో ఫ్రీ హోల్డ్‌లో ఉంచిన 5,74,908 ఎకరాల అసైన్డ్ భూముల వివరాల పున: పరిశీలన
- 2.77 కోట్ల కుల ధృవీకరణ పత్రాలు ఆధార్‌తో అనుసంధానం
- ఈ ఆర్థిక సంవత్సరం స్టాంప్, రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా రూ.10,169 కోట్ల ఆదాయం ఆర్జించాలని లక్ష్యం
- రాష్ట్రవ్యాప్తంగా 430 రియల్ ఎస్టేట్ వెంచర్లను గుర్తించి, ఆయా ప్లాట్లకు సంబంధించి యూజర్ ఫ్రెండ్లీ రిజిస్ట్రేషన్‌కు కార్యాచరణ
- దీంతో 15,570 రిజిస్ట్రేషన్లతో రూ.250 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా.

# రెవెన్యూ సేవలు మరింత సులభం

(మొదటిపేజీ తరువాయి )

**రీ-సర్వే పురోగతిపై ప్రతీ నెలా నివేదిక**

ప్రస్తుతం 6,693 గ్రామాల్లో రీసర్వే పూర్తి కాగా, ఇంకా 10,123 గ్రామాల్లో చేయాల్సి ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అయితే 2027 డిసెంబరు నాటికి రీసర్వే ప్రక్రియ పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ప్రతీ నెలా రీసర్వే పురోగతిపై నివేదిక ఇవ్వాలని నిర్దేశించారు. జాయింట్ లాండ్ పార్సెల్ మ్యాప్స్ వివాదాలను త్వరితగతిన పరిష్కరించాలని, భూమి వివరాలు డేటా బేస్ ఆన్‌లైన్‌లో ఉంటే ఈసీ జారీ చేయడం సులభమవుతుందని సీఎం అన్నారు. అలాగే 22ఏ జాబితా నుంచి తొలగించాలని వచ్చిన దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని సీఎం సూచించారు. 22ఏ ఫ్రీ హోల్డ్ భూముల విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. డాక్యుమెంట్ల వివరాలను ట్యాంపర్ చేయకుండా బ్లాక్ చెయిన్ లాంటి పటిష్ట వ్యవస్థను తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. భూముల వివరాలు అన్నీ పారదర్శకంగా ఆన్‌లైన్‌లో ఉంచితే వివాదాలు తలెత్తవని సూచించారు. డిస్ప్యూటెడ్ ల్యాండ్స్‌గా పరిగణించడం, వాటిని తొలగించడం వంటి అధికారం ఇన్నాళ్లు జాయింట్ కలెక్టర్‌కు ఉండగా... ఇకపై డిస్ప్యూటెడ్ ల్యాండ్స్ పరిష్కరించే అధికారం ఆర్డీవోలకు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. చుక్కల భూములను 22ఏ జాబితా నుంచి తొలిగించే ప్రక్రియను వేగవంతం చేయాలని చెప్పారు. 1999 వరకూ ప్రాథమిక సహకార సంఘాల వద్ద తాకట్టు పెట్టిన అసైన్డ్ భూములు కూడా 22ఏ జాబితా నుంచి తొలిగించాలన్నారు. బంజరు భూములు 1954 కంటే ముందు సేల్ డీడ్స్ రిజిస్టర్ అఫ్ హోల్డింగ్స్‌ను 22ఏ నుంచి తొలగించాలని చెప్పారు.

**రిజిస్ట్రేషన్ల శాఖ లక్ష్యం రూ.10,169 కోట్లు**

'మున్సిపల్ పరిధిలో ఉన్న అసైన్డ్ భూములు మంత్రుల కమిటీ సిఫార్సు మేరకు 250 చదరపు గజాల లోపు స్థలాల్ని 50 శాతం బేస్ వాల్యూతో రెగ్యులరైజ్ చేయండి. అలాగే ఆక్వా కల్చర్ చేస్తున్న అసైన్డ్ భూముల్ని సబ్ రిజిస్ట్రార్ విలువ ప్రకారం రెగ్యులరైజ్ చేయాలి. అలాగే...10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు కుల ధృవీకరణ పత్రం వెంటనే పొందేలా కార్యాచరణ రూపొందించాలి. ఆర్టీజీఎస్‌తో అనుసంధానించిన సమాచారం ద్వారా ఆదాయ ధృవపత్రం ఇవ్వాలి. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో రూ.10,169 కోట్ల రెవెన్యూ లక్ష్యంగా పెట్టుకున్నాం. మార్కెట్ విలువలతో భూమి విలువలు అప్ గ్రేడ్ చేయండి.' అని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు.

**రెవెన్యూ శాఖలో 86 శాతం వివాదాలు పరిష్కారం**

గత ఏడాది జూన్ 15 నుంచి ఈ ఏడాది డిసెంబర్ 1వ తేదీ వరకు రెవెన్యూ శాఖకు 5,28,217 గ్రీవెన్సులు రాగా, వాటిలో 4,55,189 అంటే 86 శాతం గ్రీవెన్సులు పరిష్కారమయ్యాయని అధికారులు తెలిపారు. పరిశీలనలో మరో 73 వేల వరకు గ్రీవెన్సులు ఉన్నాయని, ఎవరైనా అర్జీల పరిష్కారంపై అసంతృప్తి వ్యక్తం చేస్తే... ఆ ఫిర్యాదులను తిరిగి ఓపెన్ చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే జూన్ 2024 నుంచి ఇప్పటివరకు 22ఏ జాబితా నుంచి తమ భూముల వివరాలు తప్పించాలని కోరుతూ 6,846 దరఖాస్తులు దాఖలు కాగా... ఎక్స్ సర్వీస్‌మెన్, రాజకీయ బాధితులు, స్వాతంత్ర్య సమరయోధులు, 1954 కంటే ముందు అసైన్డ్ భూములు కలిగిన వాళ్ల భూములు మాత్రం 22ఏ నుంచి తొలిగించనున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులే లక్ష్యంగా నారా లోకేష్ అమెరికా పర్యటన

## డల్లాస్‌లో వరుస భేటీలతో బిజీబిజీగా మంత్రి లోకేష్

## పలువురు పారిశ్రామిక వేత్తలతో విడివిడిగా సమావేశాలు..

**(మొదటిపేజీ తరువాయి )**డల్లాస్, డిసెంబర్ 9 : అంతర్జాతీయస్థాయి వెంచర్ క్యాపిటల్ సంస్థ సీలెస్టా వీసీ మేనేజింగ్ పార్టనర్ అరుణ్ కుమార్‌తో విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ శాన్ ఫ్రాన్సిస్కోలో భేటీ అయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. అనంతరం క్రియేటివ్ ల్యాండ్ ఆషియా ఫౌండర్ సజన్ రాజ్ కురుప్, సీనియర్ పార్టనర్ ఇయాంగ్ కాపింగ్, ప్రముఖ అమెరికన్ ఫిల్మ్ డైరెక్టర్ చిక్ రసెల్‌తో సమావేశమయ్యారు. ఏపీతో గతంలో కుదుర్చుకున్న ఎంవోయూ మేరకు ప్రాజెక్ట్ పనులు ప్రారంభించాలని లోకేష్ కోరారు. ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మ కూనపునేనితో భేటీ సందర్భంగా ఏపీలో స్మార్ట్ సిటీలు, డిజిటల్ గవర్నెన్స్, ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్‌ల కోసం ఐటీ మౌలిక సదుపాయాల ఆధునీకరణకు మద్దతు ఇవ్వాలని లోకేష్ కోరారు.ఆటో డెస్క్ సంస్థ చీఫ్ టెక్నాలజిస్ట్ దేవ్ పటేల్, సీనియర్ డైరెక్టర్ అల్లిసన్ రోస్‌తో శాన్ ఫ్రాన్సిస్కోలో భేటీ అయిన విద్య,ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఏపీలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. అనంతరం శాన్ ఫ్రాన్సిస్కో కాన్సులేట్ జనరల్ శ్రీకర్ రెడ్డితో సమావేశమైన మంత్రి ఏపీలో యూఎస్ పెట్టుబడులకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. క్లౌడ్ సెక్యూరిటీ సేవల్లో పేరెన్నికగన్న జడ్ స్కాలర్ సీఈవో జే చౌదరితో ముఖాముఖిలో డేటా సెంటర్ హబ్‌గా మారబోతున్న విశాఖలో పెట్టుబడులు పెట్టాలని ప్రతిపాదించారు.రివాస్‌తో శాన్ ఫ్రాన్సిస్కోలో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. అనంతరం సేల్స్‌ఫోర్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ రాగినేనితో సమావేశమయ్యారు. ఓహ్మియమ్ చీఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆఫీసర్ చొక్కలింగం కరుప్పయ్యతో ముఖాముఖి మాట్లాడారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని, అమరావతి క్వాంటం వ్యాలీ, విశాఖ డేటా హబ్, ఏపీ పోర్టుల అభివృద్ధిలో భాగం అవ్వాలని, సంబంధిత రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని లోకేష్ కోరారు. ఏపీకి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా అమెరికా పర్యటనకు వెళ్లిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శాన్ ఫ్రాన్సిస్కో వేదికగా ప్రఖ్యాత సంస్థల సీఈవోలు, అధిపతులు, ప్రతినిధులతో భేటీ అవుతున్నారు. కాన్వా చీఫ్ కస్టమర్ సక్సెస్ ఆఫీసర్ రోబ్ గిగిలియో, ఎడ్యుకేషన్ అండ్ పబ్లిక్ సెక్టార్ విభాగాధిపతి జాసన్ విల్ మాట్, ఏఎండీ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ విభాగం) వంశీ బొప్పన, ఓపెన్ ఏఐ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ శ్రీనివాస్ నారాయణన్‌లతో వేరువేరుగా సమావేశం అయ్యారు. ఏపీలో అవకాశాలు, అనుకూలతలు వివరించి, పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు.

## పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి జక్కంపూడి కిరణ్..





**పెడన డిసెంబర్ 9 లక్ష్యం న్యూస్**

రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు జక్కంపూడి కృష్ణ కిరణ్ మంగళవారం జిల్లాలో కృతవెన్ను, బంటుమిల్లి, పెడన మండలాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారుతొలత కృతవెన్ను మండలం లక్ష్మీపురంలో రేషన్ షాప్, అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి అనంతరం సంగముడిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్నం భోజనాన్ని రుచి చూశారు.అనంతరం విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించి పాఠశాలలో భోజనం బాగుంటుందా లేదా అని విద్యార్థులు రాసి ఇవ్వాలని కోరగా పలువురు విద్యార్థులు మధ్యాహ్నం భోజనం తదితర అంశాలపై రాసి ఇచ్చారు

## 14న విశాఖలో పదో ఎడిషన్ నేవీ మారథాన్





- 17 దేశాల నుంచి భాగస్వామ్యం కానున్న 17,500 మంది ఔత్సాహికులు,
- పక్కా ఏర్పాట్లు చేయాలని అధికారులకు కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఆదేశాలు

**విశాఖపట్టణం,లక్ష్యం ప్రతినిధి డిసెంబర్ 09 :** నేవీ డే వేడుకల్లో భాగంగా ఈస్టర్న్ నేవల్ కమాండ్ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన 10వ ఎడిషన్ వైజాగ్ నేవీ మారథాన్ ను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. దీనిలో 17 దేశాల నుంచి 17,500 ఔత్సాహికులు భాగస్వామ్యం కానున్నారని, ఈ మేరకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని పేర్కొన్నారు. వెయ్యి మంది సిబ్బంది, రెండు వేల మంది వాలంటీర్లు సేవల్లో నిమగ్నమవుతారన్నారు. 42 కి.మీ, 21 కి.మీ, 10 కి.మీ, 5 కి.మీ విభాగాల్లో పోటీలు జరగనున్నాయని, మారథాన్ ఆర్కే బీచ్ వద్ద ప్రారంభమై, విశాఖ తీరప్రాంతం వెంబడి కొనసాగుతుందని వెల్లడించారు. పాల్గొనే వారికి అవసరమైన పార్కింగ్, హైడ్రేషన్ పాయింట్లు, వైద్య సేవలు తదితర ఏర్పాట్ల విషయంలో జిల్లా అధికారులు, నేవీ అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రతి రన్నర్‌కు డ్రై-ఫిట్ టీషర్ట్, నేవీ థీమ్ మెడల్, గూడీ బ్యాగ్, అల్పాహారం అందజేయాలని చెప్పారు. ఇతర ఏర్పాట్లు పక్కాగా చేయాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలని సూచించారు. శారీరక దృఢత్వం, సముద్ర అవగాహనతో పాటు నేవీ డే వేడుకల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడమే ఈ మారథాన్ ప్రధాన లక్ష్యమని ఈస్టర్న్ నేవల్ కమాండ్ అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.సమావేశంలో కెప్టెన్లు టీఆర్ఎస్ కుమార్, వినోత్ తివారీ, కమాండర్ కిశోర్, లెఫ్టినెంట్ కమాండర్లు పి. మోహంత్ నాయుడు, నరేశ్, ఏడీసీ రమణమూర్తి, ఈపీడీసీఎల్ ఎస్.ఈ. శ్యాంబాబు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా రెండవ రోజు

### తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ -2047





(మొదటిపేజీ తరువాయి )

క్రీడాకారులు, పారిశ్రామికవేత్తలు ప్రభుత్వ పెద్దలతో కమిటీ సభ్యులుగా తెలంగాణ స్పోర్ట్స్ హబ్ ను ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ క్రీడా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా నిధుల సమీకరణ కోసం స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఫండ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ అథారిటీని నూతనంగా ఏర్పాటు చేశామని మంత్రి తెలియజేశారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ద్వారా పాఠశాల స్థాయి నుండే క్రీడా వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు. అదేవిధంగా బాలికలకు, పారా అథ్లెట్ ల కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. స్పోర్ట్స్ స్కూల్లోని క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు లౌబరో యూనివర్సిటీ, కొరియా నేషనల్ స్పోర్ట్ యూనివర్సిటీ వంటి సంస్థలను భాగస్వాములుగా చేసే ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. తెలంగాణలోనే 119 నియోజకవర్గాల్లో మినీ స్టేడియాలు, గ్రామాల్లో క్రీడా మైదానాల ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వెయ్యి ఎకరాల్లో శాటిలైట్ స్పోర్ట్స్ సిటీని ఏర్పాటు చేసి తద్వారా ఒలంపిక్, అంతర్జాతీయ స్థాయి క్రీడా ఈవెంట్లకు ఆతిథ్య కేంద్రంగా హైదరాబాదును తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. స్పోర్ట్స్- టెక్ స్టార్టప్ లు టూరిజం లాంటివి అన్నీ టీ- హబ్, టి.ఎస్- ఐ పాస్ భాగస్వామ్యంతో ముందుకు సాగుతున్నాయన్నారు. అథ్లెట్ ల సంక్షేమానికి మా ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. వారికోసం గ్రేడెడ్ ఇంటెన్సివ్ లు, ఇన్సూరెన్సు, గురువందనం లాంటి స్కీములు ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. క్రీడా వ్యవస్థను బలోపేతం చేయడం కోసం కోచింగ్ మౌలిక సదుపాయాలు ఇన్నోవేషన్ అథ్లెట్ డెవలప్మెంట్ రంగాల్లో తోడ్పాటుకు భాగస్వాములు కావడానికి ఈ వేదిక ద్వారా ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ సదస్సులో మైనారిటీ శాఖ మంత్రి, ఇండియన్ క్రికెట్ టీం మాజీ కెప్టెన్ అజారుద్దీన్, తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.పీ జితేందర్ రెడ్డి,స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేనారెడ్డి,స్పోర్ట్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్ రంజన్, మాజీ క్రికెటర్లు అనిల్ కుంబ్లె,అంబటి రాయుడు, బ్యాడ్మింటన్ క్రీడాకారులు పుల్లెల గోపీచంద్ పీ.వీ సింధు, జ్వాలా గుత్తా, స్పోర్ట్స్ సీనియర్ జర్నలిస్ట్ బాలా మజుందార్, స్పోర్ట్స్ హబ్ మెంబర్ వితాదాని తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ -2047లో కుదిరిన ఒప్పందాలు :**

ఫ్యూచర్ సిటీలో రెండో రోజు కొనసాగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్. తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్న దేశ, విదేశాలకు చెందిన వివిధ కంపెనీలుగ్లోబల్ సమ్మిట్ లో వివిధ కంపెనీల ప్రతినిధులతో వరుస సమావేశాలతో బిజీ బిజీగా సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో తెలంగాణతో పెట్టుబడులకు ఎంవోయూ లు కుదుర్చుకుంటున్న పలు కంపెనీలుఎంవోయూలు కుదుర్చుకున్న సుమధుర గ్రూప్, టీసీసీఐ తైవాన్ గ్రూప్

## ప్రభుత్వ బీసీ హాస్టల్ లో మతమార్పిడికి పాల్పడు తున్న హాస్టల్ వార్డెన్



**మధురవాడ లక్ష్యం న్యూస్ డిసెంబర్ 09**

భీమిలి నియోజకవర్గం తగరపువలస జీవీఎంసీ ఫస్ట్ వార్డ్ స్థానిక బైపాస్ రోడ్ లో ప్రభుత్వ బీసీ హాస్టల్ లో పనిచేస్తున్న ప్రభుత్వ వార్డెన్ హాస్టల్లో పిల్లలకి చదువు మాన్పించి ఇద్దరు పాస్టర్ ని పెట్టి ప్రార్థనలు పాటలు నేర్పిస్తున్నారు ఈ విషయం చూసిన స్థానికులు ఆశ్చర్యాన్ని గురై వార్డెన్ ని ప్రశ్నించగా సరైన సమాధానం చెప్పలేదు స్థానికులు పందిరి నాని బాబుకి తెలియజేయగా నాని బాబు వెంటనే తెలుగుదేశం పార్టీ జీవీఎంసీ ఫస్ట్ వార్డ్ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు గారి దృష్టిలో పెట్టడం జరిగింది వెంటనే స్పందించిన తమ్మిన సూరిబాబు హాస్టల్ కి వెళ్లి జరిగిన విషయం మీద వార్డెన్ ని ప్రభుత్వ హాస్టల్లో మతాల గురించి బోధించడం ఏమిటని ప్రశ్నించగా . వార్డెన్ సమాధానం అన్ని హాస్టల్ లోని ఈ విధంగా జరుగుతుంది మా హాస్టల్ లో జరిగితే తప్పేముందని సమాధానం చెప్పారు. తమ్మిన సూరిబాబు మాట్లాడుతూ పిల్లలకి చదువు చెప్పడం మానేసి మతాల గురించి బోధించడం ఎంతవరకు కరెక్ట్ వార్డెన్ కి జీతం ఇస్తుంది పిల్లల సంరక్షణ కోసం అంతేగాని మతాలు బోధించడం కాదు దీనిపై అధికారులకి ఫిర్యాదు చేసి సమగ్ర దర్యాప్తు జరిపిన తర్వాత ప్రభుత్వం చర్యలు తీసుకునే విధంగా జరుగుతుంది అని ఈ విషయంపై స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జిపిఎంసి ఫస్ట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి దండి వెంకటేష్ భీమిలి నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ పందిరి నాని బాబు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మాస్టర్ ప్లాన్ పై ఈ నెల11 వ తేదీన ప్రజలకు అవగాహన సదస్సు

– జనవరి 4వ తేదీ వరకు అభ్యంతరాలపై గడువు పెంపు

**బాపట్ల రూరల్ డిసెంబర్ 09(లక్ష్యం న్యూస్)**



బాపట్ల పట్టణ మాస్టర్ ప్లాన్ విధివిధానాలపై ఈ నెల 11వ తేదీన పురపాలక సంఘ కార్యాలయంలో ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజల వినతులు, ప్రముఖులు,ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణ కు సంబంధించిన మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ పై పురపాలక సంఘ కార్యాలయంలో 11వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు సమావేశం ఏర్పాటు చేశామని ప్రజలందరూ పాల్గొని మాస్టర్ ప్లాన్ రూపొందించుటకు సలహాలు,సూచనలు తెలియజేయాలని కోరారు. ప్రధానంగా మాస్టర్ ప్లాన్ విధానంపై అభ్యంతరాలు తెలపడానికి జనవరి 4వ తేదీ వరకు గడువు పెంచామని ఏమైనా అభ్యంతరాలు తెలిపేవారు జనవరి 4వ తేదీ లోపు మీ అభ్యంతరాలను రాతపూర్వకంగా తెలియచేయాలని కమిషనర్ రఘునాథ్ రెడ్డి ప్రజలకు తెలిపారు.

## 26 లక్షల విలువైన ,15 బుల్లెట్ వాహనాలు స్వాధీనంచేసుకున్న నందిగామ పోలీసులు



**నందిగామ డిసెంబర్ 9 లక్ష్యం న్యూస్**

మోటార్ సైకిళ్ల( బుల్లెట్ వాహనాల) దొంగలను అరెస్టు చేసిన నందిగామపోలీసులుచాలా చాకచక్యంగావ్యహారించిపట్టుకున్ననందిగామ పోలీసులు26 లక్షల విలువైన ,15 బుల్లెట్ వాహనాలు స్వాధీనం చేసుకున్నారు ఈ క్రమంలోనందిగామ పోలీసులను అభినందించిన డీసీపీ లక్ష్మీనారాయణ (ఐపీఎస్) దొంగల గురించి పలు విషయాలను వెల్లడించిన డిసిపిలక్ష్మీనారాయణ,ఏసీపీ తిలక్,ఈ ఆపరేషన్ లో పాల్గొన్నసిఐ వైవిఎల్ నాయుడు, ఎస్ ఐ మోహన్ రావు, ఎస్ ఐ సూర్య వంశీ పోలీస్ సిబ్బంది పాల్గొన్నరు.

## సిఐటియు ఆల్ ఇండియా మహాసభల జయప్రదం కోరుతూ గోడ పత్రిక(వాల్ పోస్టర్) ఆవిష్కరణ.






**మొవ్వ, డిసెంబర్ 9 లక్ష్యం న్యూస్**

సిఐటియు అఖిలభారత మహాసభలు డిసెంబర్ 31 నుంచి 2026 జనవరి 2 వరకు విశాఖపట్నంలో జరగబోతున్నాయి. మహాసభల ప్రచారంలో భాగంగా మంగళవారం ఉదయం మొవ్వ మండల కేంద్రంలో పంచాయతీ ఆఫీస్ వద్ద గోడ పత్రిక ఆవిష్కరణ నిర్వహించటం జరిగినది. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిఐటియు జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఒడుగు గంగాధర వర ప్రసాద్, మండల సిఐటియు కన్వీనర్, గ్రామపంచాయతీ వర్కస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జిల్లా అధ్యక్షులు కొడాలి శ్రీనివాసరావు, సిఐటియు మండల నాయకులు చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, కాటా ముఠా వర్కర్స్ ప్రెసిడెంట్ శీలం కాటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు, ఆటో వర్క సీనియర్ నాయకులు రవి, వెంకట్ ,పంచాయతీ కార్మికులు డేగల నాగరాజు, పాములు, యడ్లపల్లి ఎల్లమ్మ, ప్లాట్ రిక్షా కార్మికులు వాసు తదితరులు పాల్గొన్నారు.

## మేరీకర్ట్ మెమోరియల్ సెంటినరి టౌన్ బాప్టిస్ట్ చర్చ్ ప్రతిష్ఠ

### ఈ నెల 12, 13, 14. తారీకున అందరూ ఆహ్వానితులే



**నరసరావుపేట డిసెంబర్ 09 (లక్ష్యం న్యూస్)::**

డిసెంబర్ నెల 12 13 14 తారీకులలో పల్నాడు జిల్లా నరసరావుపేటలోని మేరీ కర్ట్ మెమోరియల్ సెంటినరి టౌన్ బాప్టిస్ట్ చర్చ్ ప్రతిష్ఠ కార్యక్రమం ఈ నెల 12, 13, 14, తారీకులలో నిర్వహిస్తున్నట్లు సంఘ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పాస్టర్ ఎలీషా మున్నంగి, చర్చి అధ్యక్షులు బొమ్మ బాబు , విల్సన్ బాలసుందరం మాట్లాడుతూ ఈనెల 12 ,13 ,14 తారీకుల్లో ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నామని సుమారు 7 కోట్ల రూపాయలతో నూతన మందిరం నిర్మాణం చేపట్టామని తెలిపారు సంఘంలో అందరూ కన్నీటి ప్రార్థనతో వారి సహాయ సహకారాలతో ఈ మందిరాని నిర్మించామని తెలిపారు. 12వ తారీఖున వినుకొండ రోడ్ లోని హార్డ్ కాంపౌండ్ వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి చర్చి వద్దకు వస్తుందని తెలిపారు .మూడు రోజులు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరారపు దానియేలు , పూనూరు సునీత, తాతపూడి మోజెస్, బూదాల జాన్ వెస్లీ , పల్లె పోగు మోజెస్, గొల్లపల్లి హేమలత రాయి, గుండాల పిచ్చి బాబు, సంధ్య పోగు జియో ఫిలిం ప్, నలకుర్తి రాంబాబు, పోలే పోగు సూర్య ప్రకాష్ ,గర్నెపూడి యోహాను ,చౌటుపల్లి ఆలిస్ బెంజిమెన్ తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల డిమాండ్స్ పరిష్కారం కోరుతూ నిరసన కార్యక్రమం



**నందిగామ డిసెంబర్ 8 లక్ష్యం న్యూస్**

ఎన్టీఆర్ జిల్లా నందిగామ కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక (JAC) అధ్వర్యంలో...సహకార సంఘ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల డిమాండ్స్ పరిష్కారం కోరుతూ నిరసన కార్యక్రమం నిర్వహించారు...జి. ఓ నెం. 36 వెంటనే అమలుపరిచి 2019, 2024 తాలుకు పెండింగ్ లో వున్న వేతన సవరణలు చేసి, అప్పటివరకు మధ్యంతర భృతి ఇవ్వాలి...

- ఉద్యోగులకు చెల్లించే గ్రాట్యుటీ సిలింగ్ విధించి 2 లక్షలు మాత్రమే చెల్లిస్తున్నారు. గ్రాట్యుటీ చట్టాన్ని అమలుపరిచి చట్ట ప్రకారం గ్రాట్యుటీ చెల్లింపు చేయాలి...
- సహకార సంఘాలలో పనిచేసే ఉద్యోగులకు కూడా ప్రభుత్వ ఉద్యోగులకు అమలు అయ్యే రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలు అమలుపరచాలి...
- ఉద్యోగులకు 5 లక్షలకు తక్కువ కాకుండా ఆరోగ్య బీమా కల్పించి, ఉద్యోగి సర్వీస్ లో మరణిస్తే ఆ కుటుంబం ఆధారము లేకుండా పోతున్నందున ప్రతి ఉద్యోగికి 20 లక్షలు టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించి కుటుంబాలకు భరోసా కల్పించాలి...
- అనేక సంఘాలలో ఉద్యోగుల జీతాలను డ్యూటు నందు ఉంచడం జరిగింది, ఉద్యోగుల డ్యూటు పద్దులను రద్దు చెయ్యాలి...
- 2019 తరువాత సంఘాలలో చేరిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి...
- పి.ఏ.సి.ఎస్ ల ద్వారా కాకుండా జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల ద్వారా రైతులకు రుణాలను డైరెక్ట్ గా ఇస్తున్నారు. దీని వలన రైతులకు సరైన సమయంలో అప్పు దొరక్క పోవడమే కాకుండా ఆ ఏరియా పి.ఏ.సి.ఎస్ నిర్వీర్యం అయిపోవీచున్నని. ఈ విధానాన్ని మార్పు చేసి అన్నీ సేవలు సహకార సంఘాల ద్వారా రైతులకు అందేవిధంగా చర్యలు తీసుకోవాలి...
- రైతులకు ప్రతి సంవత్సరము వారు చెల్లించిన షేరు ధనంపై డివిడెండ్ లేదా కనీసం 6 శాతం వడ్డీ చెల్లించాలి, వెంటనే దీనిపై చర్య తీసుకొని 2011వ సంవత్సరము నుండి చెల్లించవలసిన డివిడెండ్ లేదా వడ్డీ చెల్లించి రైతులకు న్యాయం చేయాలి...
- సహకార సంఘాల సిబ్బంది బదిలీలకు మేము వ్యతిరేకం కాదు. ఈ బదలీలు జరగాలంటే డి.ఎల్.ఎస్.ఎఫ్ ను అప్కాబ్, డిసీసీబీ లు, PACS లతో ఏర్పాటు చేసి 3 సంవత్సరాల నిబందన కాకుండా నిరవదకంగా కొనసాగించి బదిలీలు చేయాలి...
- Capacity to pay నిభందనలకు సంబంధం లేకుండా ఉద్యోగుల జీతభత్యాలను DLSF ద్వారా నిరవధికంగా చెల్లించాలి...
- ప్రస్తుతము పనిచేయుచున్న Assistant Executives లేదా Clerk లను కంప్యూటర్ ఆపరేటర్ సీనియార్టీ ప్రాతిపదికిన జిల్లాలో ఖాళీగా ఉన్న సి.ఇ.ఓ పదవులను వీరిని భర్తీ చేయాలి...
- Assistant Executives DLEC ద్వారా రిక్రూట్మెంట్ జరగాలి...

ఇవన్నీ మా డిమాండ్స్ అమలు చేయాలని ఉద్యోగులు కోరారు.

## నిబంధనలకు విరుద్ధ పనులు చేయలేదనేఅక్కసు కావచ్చు...



**గుంటూరు డిసెంబర్ 9 (లక్ష్యం న్యూస్).**

ఎమ్మెల్యే గళ్ళ మాధవి చెప్పిన పనులన్నీ చేయలేదనే కోపంతోనే నిరసనకు దిగి ఉండవచ్చని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. సోమవారం జిటి రోడ్డులో గోతులను ఎమ్మెల్యే మాధవి స్వయంగా మట్టితో పూడ్చివేసి నగరపాలక సంస్థఅధికారుల బాధ్యత రాహిత్యాన్ని ఎత్తిచూపుతూ నిరసన వ్యక్తం చేసిన నేపథ్యంలో ,ఆయన స్పందించారు .మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గల్లా తీరుపై మీడియా ప్రతినిధులు లేవనెత్తిన అంశాలను కమిషనర్ ఆలకించారు. వివరణ ఇచ్చారు . పశ్చిమఎమ్మెల్యేకు ,ఇతర ఎమ్మెల్యేకు తనకు, ఎటువంటి పొరాపచ్చాలు లేవని అన్నారు. అధికారుల తీరును నిరసిస్తూ జిటిరోడ్డుపై స్వయంగా ఎమ్మెల్యే గుంతలు గోతులు పూడ్చి నగరపాలక సంస్థ అధికారులపై నిరసన వ్యక్తం చేయడం తన దృష్టికి వచ్చిందన్నారు. అయితే ఆ రోడ్డు, రోడ్లు భవనాల శాఖ నిర్వహణ పరిధిలో మాత్రమే ఉంటుందన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కు, ఆర్ అండ్ బి రోడ్ల మరమ్మత్తులతో, నిర్వహణతో ఎటువంటిసంబంధం లేదన్నారు .ఆ రోడ్లు నిర్వహణ ఆర్ అండ్ బి శాఖ తప్ప,తాము చేపడితే విజిలెన్స్ విచారణ కూడా ఎదుర్కోవలసి ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో ,తమకు సంబంధంలేని అంశాన్ని, తమలోపంగా ఎమ్మెల్యే భావించి ,నిరసన వ్యక్తం చేసి ఉండవచ్చని కమిషనర్ అన్నారు. పలుసార్లు ఎమ్మెల్యేగా మాధవి కమిషనర్ పై అసంతృప్తి వ్యక్తం చేసిన అంశాల గురించి మీడియా ప్రతినిధులు గుర్తు చేశారు. అందుకు ఆయన స్పందించారు. చట్ట పరిధిలో తాను, ప్రజాప్రతినిధులు చెప్పిన పనులు చేయడం సహజమన్నారు .అయితే చట్ట విరుద్ధంగా, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న కొన్నిపనులను ఆమె చేయమని కోరడంతో , నిరాకరించానన్నారు. ఆ కోపంతో ఆమె గోతులు పూర్చినిరసన వ్యక్తం చేసి ఉండొచ్చని కమిషనర్ శ్రీనివాసులు పేర్కొన్నారు.



## అనధికార నిర్మాణాలు, వ్యాపారాల ఆట కట్టిస్తాం...

**గుంటూరు డిసెంబర్ 9 (లక్ష్యం న్యూస్).**

నగరంలో అనధికార నిర్మాణాలను ఉపేక్షించేది లేదని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు హెచ్చరించారు. ఈ ఏడాది ఆగస్టు కు ముందు ఉన్న అనధికార కట్టడాల యజమానులు, బిపిఎస్ స్కీం కింద క్రమబద్ధీకరణ చేసుకోవాలని ఆయన సూచించారు. మంగళవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీనివాసులు మాట్లాడారు. నగరంలో ఇప్పటివరకు 1150 అనధికార కట్టడాలను గుర్తించామని ,ఒక ప్రత్యేక బృందం సమీక్షించి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. బిపిఎస్ స్కీం నిర్దేశిత గడువులోగా అక్రమ కట్టడాలను క్రమబద్ధీకరించుకోవాలని కోరారు. డిస్లే బోర్డులు ఏర్పాటు, ప్రకటన ల తీరు కోసం పారదర్శక చర్యలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. జీఎస్టీ తోపాటు ప్రింటింగ్ ప్రెస్ తదితర సమగ్ర సమాచారాన్ని తీసుకున్న తర్వాతే అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు.



ఇప్పటివరకు ఉన్న ఐదు కోట్ల బకాయిలను ఈ నెల 15 లోపు చెల్లించాలని కోరారు. అలాగే బుడంపాడు బైపాస్ రోడ్ లోని అనధికార హోల్సేల్ కూరగాయల మార్కెట్ నిర్వాహకులకు, స్థల యజమానులకు నోటీసులు పంపి తొలగింపుకు చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ వివరణ ఇచ్చారు. కొల్లి శారద హోల్సేల్ మార్కెట్ నూతన లీజు దారులకు జరుగుతున్న అన్యాయంపై ఆయన స్పందించారు .వారు నష్టపోకుండా అనధికార మార్కెట్ కు కళ్లెం వేస్తామని ప్రకటించారు. న్యాయపరమైన చిక్కులు వల్లే కొంత జాప్యం జరుగుతుందని శ్రీనివాసులు వివరించారు. ప్రగతి నగర్, యానాది కాలనీ తదితర ప్రాంతాల్లో 20 ఏళ్లుగా నివసిస్తున్న ఆక్రమణదారులకు త్వరలో కౌన్సిల్ జనరల్ బాడీ మీటింగ్లో సమీక్షించి పట్టాలిచ్చేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. ప్రతిపాడు నియోజకవర్గం పరిధిలోని గుంటూరుకు ఆనుకుని ఉన్న11 గ్రామాలు, కార్పొరేషన్ లో విలీనం చేసేందుకు కూడా జనరల్ బాడీ మీటింగ్ లో అజెండా పెడుతున్నట్లు కమిషనర్ శ్రీనివాసులు వెల్లడించారు. అక్రమ కట్టడాల విషయంలో నిర్లక్ష్యం గా విధులు నిర్వహించే టౌన్ ప్లానింగ్ ఉద్యోగులపై తప్పక చర్యలు ఉంటాయని ఆయన వివరించారు.

## అనధికార కూరగాయల హెూల్సేల్ మార్కెట్ విక్రయాలను అడ్డుకున్న కమిషనర్



**గుంటూరు డిసెంబర్ 9 (లక్ష్యం న్యూస్).**

నగరపాలక సంస్థ పరిధిలో అనధికార హోల్ సేల్ కూరగాయల వ్యాపారంకు అనుమతులు లేవని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. మంగళవారం నందివెలుగు రోడ్ లోని నగరపాలక సంస్థ కొల్లి శారద హెూల్ సేల్ కూరగాయల మార్కెట్ ఎదుట రోడ్ మీ జరుగుతున్న అనధికారిక కూరగాయల హెూల్ సేల్ విక్రయాలను కమిషనర్ అడ్డుకొని, రెవెన్యూ, పట్టణ ప్రణాళిక అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిఎంసి, ఇతర ప్రభుత్వ విభాగాల నుండి నిర్దేశిత అనుమతులు లేకుండా, అనధికారికంగా, అత్యంత రద్దీగా ఉండే రోడ్ పై హెూల్ సేల్ కూరగాయల విక్రయాలు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే నగరపాలక సంస్థ కొల్లి శారద హెూల్ సేల్ మార్కెట్ ల్లో టెండర్ ద్వారా షాప్ లు దక్కించుకున్న వారు రోడ్ల మీద జరుగుతున్న అనధికార వ్యాపారాల వలన తాము తీవ్రంగా నష్ట పోతున్నామని పలు దఫాలుగా ఫిర్యాదులు చేశారన్నారు. ప్రతి రోజు రాత్రి సమయంలో జిఎంసి పట్టణ ప్రణాళిక, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా అనధికార వ్యాపారాలు జరగకుండా పర్యవేక్షణ చేస్తారన్నారు. అలాగే కొల్లి శారద మార్కెట్ కి రోడ్ వైపుగా ఉన్న దుకాణాలను కూడా స్వాధీనం చేసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అనంతరం పరమాయికుంట ప్రాంతంలో పలు అభివృద్ధి పనులను తనిఖీ చేసి, పనులు జరిగే సమయాల్లో ఎమినిటి కార్యదర్శులు అక్కడే ఉండి పర్యవేక్షణ చేయాలని, పనుల్లో నాణ్యత లోపిస్తే కాంట్రాక్టర్ ని బ్లాక్ లిస్టు లో చేర్చడంతో పాటు, కార్యదర్శిపై కూడా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎస్ఎస్ లు తమకు కేటాయించిన ట్రాక్టర్ల ద్వారా రోడ్ల పక్కన ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని ఆదేశించారు.ర్యటనలో డిఈఈ కళ్యాణరావు, హనీఫ్, ఆర్ఓ సాదిక్ భాష ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రైతుల నుండి ప్రతి ధాన్యపు గింజ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కొనుగోలు చేస్తున్నాం

**చల్లపల్లి డిసెంబర్ 9 లక్ష్యం న్యూస్**

ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైతుల నుండి ప్రతి ధాన్యపు గింజ కొనుగోలు చేస్తున్నట్లు కృష్ణా జిల్లా చల్లపల్లి మండలం మాజేరు పిఎసిఎస్ సీఈఓ చక్రపాణి తెలిపారు ఆయన మంగళవారం సాయంత్రం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మాజేరు పిఎసిఎస్ పరిధిలో సుమారు 3000 ఎకరాలలో వరి సాగు చేయబడిందని 1600 మంది రైతులు ఉన్నట్లు చెప్పారు వాతావరణంలో మార్పులు సంభవించడంతోపాటు తుఫాన్ భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో రైతులు ఎక్కడకక్కడే వరి కోతలు కోయడంతో పాటు యంత్రాల సహాయంతో వారి నూర్పుళ్ళు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు అన్ని ప్రాంతాలలో ఒకేసారి వ్యవసాయ పనులు ముమ్మరంగా ప్రారంభం కావడంతో పాటు రైతులు వారి వారి పొలాలలో వరి కోతలు కోయడంతో పాటు నూర్పుళ్ళు నూర్చి ధాన్యాన్ని ఆరబెట్టి భద్రపరచుకోవడం జరిగిందన్నారు దీంతో పాటు ప్రభుత్వం ఎప్పటికప్పుడు వాతావరణ సూచనలను తెలియజేస్తూ రైతులను అప్రమతం చేసిన విషయాన్ని గుర్తు చేశారు అంతేకాకుండా పిఎసిఎస్ సీఈవో సిబ్బంది స్వయంగా పొలాలకు వెళ్లి రైతులను కలిసి అవగాహన పెంపొందించడంతోపాటు ప్రభుత్వ నిబంధనల మేరకు దాన్యం కొనుగోలు చేస్తున్న విషయాన్ని వివరించినట్లు తెలిపారు ఈ నేపథ్యంలో రైతులు నూర్చిన ధాన్యాన్ని ఆరబెట్టి మిల్లులకు తరలిస్తున్నట్లు చెప్పారు పిఎసిఎస్ ల ద్వారా ఎప్పటికీ 50% ధాన్యాన్ని కొనుగోలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు రైతులు వారు పండించిన పంటను భద్రపరుచుకోవడంతోపాటు ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తరలించాలని సూచించారు ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చక్రపాణి రైతులకు విజ్ఞప్తి చేశారు.



ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
బుధవారం 10-12-2025

# కాంగ్రెస్ పార్టీ లక్కిరెడ్డిపల్లి ఉపాధ్యక్షులుగా మొగల్ ఇర్షాద్ అలీ

## లక్కీరెడ్డిపల్లి మండలం లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తా

**లక్ష్యం న్యూస్ అన్నమయ్య జిల్లా బ్యూరో**

లక్కిరెడ్డిపల్లి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా మొగల్ ఇర్షాద్ అలీ రాయచోటి లో కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు నుండి నియామక పత్రం అందుకున్నట్లు మొగల్ ఇర్షాద్ అలీ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని లక్కిరెడ్డిపల్లి మండల మరియు పరిసర ప్రాంత గ్రామాలన్నిటిని సమానమైన అభివృద్ధి కోసం అడుగులు వేస్తానని ఆలాగే పేద ప్రజల సామాన్య ప్రజల హక్కులపై పోరాడుతానని,రాబోవు రోజులలో కార్యాచరణ రూపొందించుకొని ప్రజల సమస్యలపై పోరాడతానని జిల్లా నాయకత్వం ఆదేశాలను పాటిస్తూ కాంగ్రెస్ పార్టీని ప్రజల్లోకి తీసుకుని ప్రజాధరణ చూరగొనేందుకు శక్తి వంచన లేకుండా కష్టపడతారని తెలిపారు జిల్లా నాయకత్వం నాపై నమ్మకం ఉంది నన్ను లక్కిరెడ్డిపల్లి మండల ఉపాధ్యక్షులుగా నియమించినందుకు నా శక్తివంచన లేకుండా పనిచేస్తామని జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా డీసీసీ గాజుల భాస్కర్ గారు రాయచోటి పట్టణ అధ్యక్షులు షేక్ బాబా సర్దార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు,


డిసిసి అధ్యక్షులు గాజుల భాస్కర్ నియామక పత్రం మార్చుకుంటున్న మొగల్ ఇర్షాద్ అలీ

# రేపు నాగాయలంకలో ప్రజా దర్బార్



అవనిగడ్డ ఎమ్మెల్యే శ్రీ మండలి బుద్ధప్రసాద్ గారి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమం రేపు నాగాయలంకలో నిర్వహించనున్నారు.

**వేదిక:-**
నాగాయలంక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం

**సమయం:-**
బుధవారం ఉదయం 10 గంటల నుంచి 12గంటల వరకు

ఈ కార్యక్రమానికి అవనిగడ్డ ఎమ్మెల్యే శ్రీ మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీ పెనుమూడి సాయిబాబు విచ్చేయనున్నారు. మండలంలోని అన్ని శాఖల డివిజన్, మండల అధికారులు, పంచాయతీ ఈఓలు, కార్యదర్శులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. మండల పరిధిలోని గ్రామాల ప్రజలు తమ తమ సమస్యలు, వినతులు ఎమ్మెల్యే గారి దృష్టికి వినతిపత్రాల రూపంలో తీసుకువచ్చి పరిష్కారాలు పొందగలరు.

# కృష్ణవేణి డిగ్రీ కాలేజీలో "రోడ్ మ్యాప్ టు లెర్న్ డేటా సైన్స్" పై అవగాహన సదస్సు







**నరసరావుపేట డిసెంబర్ 09 (లక్ష్యం న్యూస్)::** కృష్ణవేణి డిగ్రీ కాలేజీలో డేటా సైన్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యార్థుల కోసం "రోడ్ మ్యాప్ టు లెర్న్ డేటా సైన్స్" అనే అంశంపై నేడు సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెంకట్ ఇక్కుర్తి హాజరయ్యారు. ఆయన అమెరికా పౌరుడు (USA Citizen) గా, ప్రస్తుతం Bayer Pharma, USA లో Manager - Clinical Data Integration గా పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వెంకట్ ఇక్కుర్తి విద్యార్థులకు డేటా సైన్స్లో కెరీర్ అవకాశాలు, అవసరమైన నైపుణ్యాలు, భవిష్యత్ టెక్నాలజీ అవకాశాలు, మరియు ప్రాక్టికల్ లెర్నింగ్ పద్ధతులపై విలువైన సూచనలు అందించారు. విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, గ్లోబల్ స్టాండర్డ్కు అనుగుణంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమానికి కాలేజీ ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, సతీష్, హాజరై ప్రసంగించారు. విద్యార్థులు ఇలాంటి ఆధునిక టెక్నాలజీ సెమినార్లలో పాల్గొని, తమ భవిష్యత్కు బలమైన పునాదులు వేసుకోవాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమాన్ని కాలేజీ డేటా సైన్స్ విభాగం విజయవంతంగా నిర్వహించటం జరిగింది.

# అన్న క్యాంటీన్ల నిర్వహణలో ఆలక్ష్యం తగదు



**గుంటూరు డిసెంబర్ 9 (లక్ష్యం న్యూస్).**
అన్నక్యాంటీన్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం చుట్టగుంట సెంటర్లోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, అన్న క్యాంటీన్లలో ఆహారం తీసుకునేవారి సంఖ్య రోజురోజుకి పెరుగుతుందని, కొందరు క్యాంటీన్ లోపల స్థలం సరిపోక కాంపౌండ్ లోపల కూర్చొని భోజనం చేస్తున్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. లైటింగ్, ఫ్యాన్ల ఏర్పాటు, ఎక్కడైనా మరమత్తులు ఉంటే వెంటనే చేపట్టాలన్నారు. ఆహార సరఫరా అనంతరం ప్రాంగణం శుభ్రం చేయాలని అక్షయపాత్ర సిబ్బందిని ఆదేశించారు. ప్రతి రోజు ప్రభుత్వ నిర్దేశిత సమయంలో ఆహారం అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.

# లయన్స్ జిల్లా సేవా యజ్ఞం లో భాగంగామచిలీపట్నం పర్యటన లో పర్యటించిన కృష్ణాజిల్లా లైన్స్ క్లబ్ గవర్నర్ ఆంజనేయులు










**మచిలీపట్నం డిసెంబర్ 9 లక్ష్యం న్యూస్**
అంతర్జాతీయ సేవ సంస్థ లైన్స్ ఇంటర్నేషనల్ 316D జిల్లా గవర్నర్ లయన్ వి వి పి ఎస్ ఆంజనేయులు గారి 100 రోజుల సేవా యజ్ఞం అక్టోబర్ 2 నుండి జనవరి 13 వరకు కొనసాగుతుంది. ఈ క్రమంలో జిల్లాలోని 107 క్లబ్స్ సందర్శించి ఆ క్లబ్స్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మంగళవారం మచిలీపట్నం క్లబ్ ద్వారా వారి సేవా యజ్ఞాన్ని కొనసాగించారు. ముందుగా చిలకలపూడి పాండురంగ స్వామివారి దేవాలయంలో లయన్ వి వి పి ఎస్ ఆంజనేయులు గారికి స్వాగతం పలికిన మచిలీపట్నం లయన్స్ సభ్యులు ఆలయ ప్రాంగణంలో వివిధ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. తదుపరి లయన్స్ విజన్ కేర్ చైర్మన్ లయన్ యర్రంశెట్టి శ్రీనివాసరావు గారి సహకారంతో జగన్నాథపురం లోని బ్రిగేడ్ స్కూల్ నందు 200 విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం చిలకలపూడి లోని అన్నపూర్ణ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టారు.జిల్లా గవర్నర్ లయన్ వివిపిఎస్ ఆంజనేయులు గారు మాట్లాడుతూ ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు అన్నదానం జరిగేలాగా కార్యక్రమం చేపట్టామని లక్ష మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ళజోళ్ళు కూడా ఉచితంగా ఇచ్చే కార్యక్రమం చేస్తున్నామని తెలిపారు. అధ్యక్షులు లయన్ పంచపర్వాల హిమబిందు గారు మాట్లాడుతూ జిల్లా గవర్నర్ గారు తలపెట్టిన అన్ని కార్యక్రమాలు మచిలీపట్నం క్లబ్ ద్వారా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. 65 సంవత్సరాలు ఘన చరిత్ర కలిగిన మచిలీపట్నం క్లబ్బుకు ప్రెసిడెంట్గా సేవలందించడం ఆనందంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లయన్ చెన్నారెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు, లయన్ సుదీర్పాల్ రెడ్డి గారు, ఎస్.ఈ. శ్రీనివాస్ గారు మచిలీపట్నం లైన్స్ క్లబ్ నాయకులు లయన్ జి రామబ్రహ్మం గారు, డి ఉమామహేశ్వరరావు గారు, లయన్ సిహెచ్ సుబ్రమణ్యం గారు, లయన్ గోరంట ప్రసాద్ గారు, లయన్ మేడిశెట్టి యోగేశ్వరరావు గారు, లయన్ పి హేమ శంకర్ గారు పాల్గొన్నారు.

# నీటి నిల్వలుదోమల పెరుగుదలకు ఆవాసాలు

## జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణసుబ్బరాయణం



**తెనాలి డిసెంబర్ 09 (లక్ష్యం న్యూస్)**
పట్టణంలో వివిధ ప్రాంతాలలో జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం మంగళవారం సందర్శించారు. ఇంటింటికి దోమలు వాటి యొక్క ఉత్పత్తి స్థానాలు నివారణ చర్యలు వాటి ద్వారా వ్యాపించి వివిధ రకాల వ్యాధులను గురించి అవగాహన కల్పిస్తూ దోమలు పెరుగుదలకు అవకాశం ఉన్న నీటి మూలాలను తొలగింప చేశారు.స్థానిక గంగానమ్మపేట, ఐతాకాలనీ లింగారావు సెంటర్ ,పినపాడు తదితర ప్రాంతాలలో మలేరియా, ఫైలేరియా సిబ్బందితో కలిసి అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేయుచు దోమలు పెరుగుదలకు ఉన్న అవకాశాలను ఎలా గుర్తించాలో ప్రజలకు వివరించారు. ముఖ్యంగా నీటి నిల్వలు దోమలకు ఉత్పత్తి స్థానాలు అనే మూల సూత్రంపై దోమల యొక్క సంతతి పెరిగి వ్యాధుల వ్యాప్తికి కారణమవుతున్నాయని నీటిని నిల్వలను వారానికి ఒక్కసారైనా మార్చుకొనవలెనని, ప్రతి నీటి నిల్వలపైమూతలను పెట్టుకొని ఉంచవలెనని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా దోమల ద్వారా మలేరియా,డెంగ్యూ, చికెన్ గునియా ,బోదకాలు, మెదడువాపు, వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతాయని ప్రజలు అవగాహన పెంపొందించుకొని సహకరించాలని కోరారు.ఈకార్యక్రమంలో డాక్టర్ పరిశపోగు హనోక్ బాబు, తెనాలి సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకర్ రెడ్డి, జిల్లా సబ్ యూనిట్ అధికారి సూద శివ గణేష్, పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీ కంఠ ఉమాకాంత్ , ఆరోగ్యవిస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి , ఫైలేరియా ఎస్ హెచ్ఐ గుద్ధంటి రవికుమార్,మలేరియా సూపర్వైజర్స్ దీపాల శ్రీనివాసరావు,దాసరి శివ నాగమల్లేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ మున్నంగి రత్నాకర రావు, షేక్ నవీద్ , సంకాశరత్ బాబు , సయ్యద్ కరిముల్లా , ఆలీ , షేక్ భాషీద్,ఏఎన్ఎం అనిత తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి ఉదారంగా విరాళాలు ఇవ్వాలి



## - జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

**అనకాపల్లి (కలెక్టరేట్ ),లక్ష్యం ప్రతినిధి డిసెంబర్ :**
దేశ రక్షణలో అసువులు బాసిన, విధి నిర్వహణలో గాయపడిన మాజీ సైనికులు, వారి కుటుంబాల సంక్షేమానికి ఉద్దేశించిన సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి ప్రతి ఒక్కరూ ఉదారంగా విరాళాలు అందించాలని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా సైనిక సంక్షేమ వింగ్ కమాండర్ చంద్రశేఖర్ తో కలిసి సాయుధ దళాల జెండా ని మరియు గోడపత్రికను జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముందుగా కలెక్టర్ పతాక దినోత్సవ నిధికి విరాళం అందించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పౌరులు, వ్యాపార వేత్తలు, పారిశ్రామిక వేత్తలు ఈ మహత్తర కార్యానికి పెద్ద మనసుతో సహకరించాలని కోరారు. రక్షణకు పాటుపడిన వీరుల పట్ల కృతజ్ఞతగా, వారి కుటుంబాల కోసం విరాళాలు ఇవ్వడం మన సామాజిక బాధ్యత అని కలెక్టర్ ఉద్ఘాటించారు. %ఖూఱ/ౡ=% కోడ్ ద్వారా కూడ విరాళాలు చెల్లించవచ్చన్నారు. మనం ఇచ్చే ప్రతి రూపాయి నేరుగా జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయ సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలో జమ అవుతాయన్నారు. ప్రతి సంవత్సరము డిసెంబర్ 7 వ తేదీన సాయుధ దళల పతాక దినోత్సవం కార్యక్రమం జరుపుకోవడం జరుగుతుందన్నారు.అలాగే అనకాపల్లి లో సైనిక్ సంక్షేమ భవన నిర్మాణానికి 0.70 సెంట్లు భూమి మరియు అనకాపల్లి జిల్లాకి సంబంధించిన 09 మంది యుద్ధ వీరులు కి 300 గజాల స్థలం ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా సైనిక వెల్ఫేర్ అధికారి చంద్రశేఖర్, సూపరింటెండెంట్ జి కృష్ణారావు, అనకాపల్లి సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అగ్గాల హనుమంతరావు, మాజీ సైనికుడు కనకరాజు తదితరులు పాల్గొన్నారు.




# పదవ తరగతి విద్యార్థుల ప్రేరణ సదస్సు సక్సెస్




**గుంటూరు డిసెంబర్ 9 (లక్ష్యం న్యూస్).** ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ డెమోక్రటిక్ ఆధ్వర్యంలో గుంటూరులో అవగాహన సదస్సు జరిగింది. %ూ =% విద్యాసంస్థల సహకారంతో శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో మోటివేషన్ క్లాసులు నిర్వహించారు. మోటివేటర్ గంపా నాగేశ్వరావుతో టెన్త్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఈ సదస్సు ఏర్పాటు చేశారు. ప్రణాళికాబద్ధంగా చదవడం ద్వారా పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించే అవకాశం ఉందని ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చిన్నం శ్రీనివాసరావు తెలిపారు.ఇలాంటి మోటివేషన్ క్లాసులు విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని చెప్పారు. అదేవిధంగా విద్యార్థులను అన్ని విధాలా తీర్చి దిద్దేందుకు నిరంతరం ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని %ూ =% విద్యాసంస్థల డీన్ తమ్మా అప్పిరెడ్డి, ప్రిన్సిపల్ నిమ్మగడ్డ సురేష్, తెలిపారు.ఈకార్యక్రమంలోఅసోసియేషన్ స్టేట్ ట్రెజరర్ సాదినేని శ్రీనివాసరావు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
బుధవారం 10-12-2025

# 14 తేదీన విశాఖలో పదో ఎడిషన్ నేవీ మారథాన్

– పక్కా ఏర్పాట్లు చేయాలని అధికారులకు కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఆదేశాలు

విశాఖపట్టణం,డిసెంబర్ 09 (లక్ష్యం న్యూస్) నేవీ డే వేడుకల్లో భాగంగా ఈస్ట్రన్ నేవల్ కమాండ్ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన 10వ ఎడిషన్ వైజాగ్ నేవీ మారథాన్ ను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. దీనిలో 17 దేశాల నుంచి 17,500 ఔత్సాహికులు భాగస్వామ్యం కానున్నారని, ఈ మేరకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని పేర్కొన్నారు. వెయ్యి మంది సిబ్బంది, రెండు వేల మంది వాలంటీర్లు సేవల్లో నిమగ్నమవుతారన్నారు. 42 కి.మీ, 21 కి.మీ, 10 కి.మీ, 5 కి.మీ విభాగాల్లో పోటీలు జరగనున్నాయని, మారథాన్ ఆర్కే బీచ్ వద్ద ప్రారంభమై, విశాఖ తీరప్రాంతం వెంబడి కొనసాగుతుందని వెల్లడించారు. పాల్గొనే వారికి అవసరమైన పార్కింగ్, హైడ్రేషన్ పాయింట్లు,



వైద్య సేవలు తదితర ఏర్పాట్ల విషయంలో జిల్లా అధికారులు, నేవీ అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రతి రన్నర్‌కు డ్రై-ఫిట్ టీషర్ట్, నేవీ థీమ్ మెడల్, గూడీ బ్యాగ్, అల్పాహారం అందజేయాలని చెప్పారు. ఇతర ఏర్పాట్లు పక్కాగా చేయాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలని సూచించారు. శారీరక దృఢత్వం, సముద్ర అవగాహనతో పాటు నేవీ డే వేడుకల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడమే ఈ మారథాన్ ప్రధాన లక్ష్యమని ఈస్ట్రన్ నేవల్ కమాండ్ అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమావేశంలో కెప్టెన్లు టీఆర్ఎస్ కుమార్, వినోత్ తివారీ, కమాండర్ కిశోర్, లెఫ్టినెంట్ కమాండర్లు పి. మెహంత్ నాయుడు, నరేశ్, ఏడీసీ రమణమూర్తి, ఈపీడీసీఎల్ ఎస్.ఈ. శ్యాంబాబు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి రైతులపై అన్యాయం ఆగాలి.



గుంటూరు డిసెంబర్ 9 (లక్ష్యం న్యూస్). గుంటూరు, ప్రకాశం జిల్లాల ప్రత్తి రైతులు తీవ్రమైన సంక్షోభంలో ఉన్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం గుంటూరు సిపిఐ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయనుఈ ఖరీఫ్‌లో తుఫాన్లు, అధిక వర్షాలు, తెగుళ్ల కారణంగా రైతులకు భారీ నష్టం వాటిల్లిందని చెప్పారు. ఎకరానికి 10 క్వింటాళ్లు రావాల్సిన చోట 3%-%4 క్వింటాళ్లకు మాత్రమే దిగుబడి పడిపోయిందని, అధిక తేమ శాతం పేరుతో %జజ×% కేంద్రాలు కొనుగోళ్లు తిరస్కరిస్తుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.రైతులు నష్టాల్లో ఉన్న సమయంలో ప్రభుత్వం సహాయం చేయాలి. కానీ ప్రస్తుతం రైతులు తమ ప్రత్తిని ప్రైవేటు వ్యాపారులకు క్వింటాకు రూ.5,000%-%6,000కే అమ్ముకోవాల్సి వస్తోంది. ఇది రైతాంగానికి భారీ దెబ్బ" అని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర సరిపోదని, కనీసం క్వింటాకు రూ.12,000 మద్దతు ధర నిర్ణయించి రైతుల పట్ల న్యాయం చేయాలి అని డిమాండ్ చేశారు.ఈ సమస్యలపై ఆందోళన వ్యక్తం చేస్తూ డిసెంబర్ 10న ఉదయం 10 గంటలకు గుంటూరు లక్ష్మీపురంలోని %జజ×% కార్యాలయం వద్ద %ూ×ఖూ-జూ×% ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులందరూ పెద్దఎత్తున హాజరై తమ సమస్యలను గట్టిగా వినిపించాలని ఆయన పిలుపునిచ్చారు.రైతుల రక్షణలో %జూ×-ూ×ఖూ% ఎల్లప్పుడు నిలబడుతుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి నిబంధనలు సడలించి ప్రత్తి మొత్తాన్ని కొనుగోలు చేసే చర్యలు తీసుకోవాలని అజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

# ప్రధానమంత్రి ఆవాస యోజన 2.0 ప్రారంభించిన విప్ తంగిరాల సౌమ్య





**నందిగామ డిసెంబర్ 9 లక్ష్యం న్యూస్**

కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వాల కలయికతో లబ్ధిదారులకు భారీ ప్రయోజనంనందిగామలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 కార్యక్రమంలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పట్టణం పాత బస్టాండ్ సెంటర్ బాబు జగజీవన్ రామ్ భవనంలో మంగళవారం నాడు ప్రధానమంత్రి ఆవాస యోజన 2.0 ఘనమైన ప్రారంభోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్యఅతిథిగా హాజరై అధికార యంత్రాంగం మరియు కూటమి నేతలతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా తంగిరాల సౌమ్యమాట్లాడుతూపేదవారికి గృహ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం ద్వారా 1,50,000 రూపాయలు, రాష్ట్రప్రభుత్వం ద్వారా 1,00,000 రూపాయలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులనుంచి 27,000 రూపాయలు, %×ఎనూ% కింద 12,000 రూపాయలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ కానున్నట్టు వివరించారు. అదేవిధంగా, అర్బన్ లోకల్ బాడీ (%ఖూదీ%) ప్రాంతాల్లో 2,50,000 మరియు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (%ఖణూ%) ప్రాంతాల్లో 2,89,000 వరకు ప్రయోజనాలు అందనున్నాయని తెలిపారు.కూటమి ప్రభుత్వం పేదవాడి సంక్షేమానికి కట్టుబడి ఉందని,"కూడు%-%గూడు%-%గుడ్డ" అనే నినాదంతో సామాన్యుడి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించిన నటసార్వభౌమ నందమూరితారకరామారావు వారసత్వాన్ని ప్రభుత్వం కొనసాగిస్తున్నదని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అప్పుల భారంలో ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో అభివృద్ధి%-%సంక్షేమం అనే రెండు కళ్ల సిద్ధాంతంతో ముందుకు సాగుతున్నామని సౌమ్య తెలిపారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, డిప్యూటీ సీఎంపవన్ కళ్యాణ్ కి, అలాగే సంబంధిత శాఖ మంత్రివర్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ప్రధానమంత్రి ఆవాస యోజన 2.0 ప్రారంభంతో నందిగామ ప్రాంతంలో పేదల గృహాల కల మరింత చేరువైందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెటింగ్ కమిటీల ఉపాధ్యక్షులు కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోటా వీరబాబు, మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు,వివిధ హోదాల డైరెక్టర్లు, నీటి సంఘం అధ్యక్షులు, వివిధ హోదాల కూటమి నేతలు, అధికార యంత్రాంగం,లబ్ధిదారులు, పార్టీ నేతలు,కార్యకర్తలు, అభిమానులు పార్టీ సానుభూతిపరులు పెద్ద ఎత్తున ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# బక్కన్న పాలెం జడ్పీ హైస్కూల్లో తొమ్మిదో క్లాస్ విద్యార్థి ప్రతిభ





**మధురవాడ లక్ష్యం న్యూస్ డిసెంబర్ 09**

మధురవాడ బక్కన్నపాలెం జడ్పీ హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న సిరపు సాయి శ్రీనివాస్ జిల్లాస్థాయి సైన్స్ ప్రతిభన్వేషణలో కోస్టర్ మేకింగ్ విశాఖ జిల్లా స్థాయిలో మొదటి విజేతగా బహుమతి అందుకున్నాడు ఇప్పుడు రాష్ట్ర స్థాయిలో సెలెక్ట్ అవ్వడం ఆనందంగా ఉందని జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగు ఆనందం వ్యక్తం చేశారు సీల్డ్ తో పాటు రూ 1500/ రూపాయలు బహుమతిగా అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగు ఉపాధ్యాయులు దివాకరు, సంధ్యారాణి, రవణమ్మ, కనకరత్నం, శిరీష పాల్గొన్నారు

# డిసెంబర్ 21వ తేదీ నుంచి జనవరి 21వ తేదీ వరకు మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ టోర్నమెంట్

**– జనవరి 23వ తేదీన నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని క్రికెట్ టోర్నమెంట్**
**– గెలుపొందిన విజేతలకు రూ. 3లక్షలు, రూ.2 లక్షలు, రూ. లక్ష బహుమతులు ప్రధానం**
**– నమోదు చేసుకున్న 128 జట్లకు మొదటి రౌండ్ డ్రా**

**మంగళగిరి డిసెంబర్ 09 ( లక్ష్యం న్యూస్)**

జనవరి 23న రాష్ట్ర ఐటీ విద్యా శాఖల మంత్రి, మంగళగిరి శాసన సభ్యులు నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి పట్టణంలోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(బోగి ఎస్టేట్స్)లో డిసెంబర్ 21 తేదీ నుంచి జనవరి 21వ తేదీ వరకు మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. ఈ టోర్నమెంట్ కు 128 క్రికెట్ జట్లు నమోదు చేసుకోగా ఆ జట్లకు టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్ లో మంగళవారం సాయంత్రం మొదటి రౌండ్ డ్రా తీసి పోటీ పడనున్న జట్ల యొక్క వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య మాట్లాడుతూ ఈవెంట్ స్పాన్సర్లగా సాయి పావని కన్స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, బిజ్ 51, సోనోవిజన్, హోటల్ డి దేవ్, మెడ్ స్టార్ హాస్పటల్స్ తాడేపల్లి, సిగ్నేచర్ డైన్, హైపర్ ప్యాక్ ప్రైవేట్ లిమిటెడ్, కోకోకోలా, వీ వైబ్ ఈవెంట్స్ వ్యవహరిస్తాయన్నారు. ప్రతి మ్యాచ్‌ను గోపి టీవి యూట్యూబ్ ఛానల్, వి డిజిటల్ ద్వారా ప్రత్యక్ష ప్రచారం అందించడం జరుగుతుందని చెప్పారు. ప్రీమియర్ లీగ్, సిజన్-4 పోటీలలో ప్రథమ బహుమతి కింద రూ 3 లక్షలు మంగళాద్రి డెవెలపర్స్, ద్వితీయ బహుమతి కింద రూ 2 లక్షలు మంచికలపూడి వైష్ణవి, తృతీయ బహుమతి కింద రూ. లక్ష నగదును వెలగపూడి కిషోర్ సహకారంతో బహుమతులు ప్రధానం చేస్తారన్నారు. అలాగే ప్రతి మ్యాచ్‌కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రూ. 3 వేలు జవ్వాది కిరణ్ చందు, ప్రతి మ్యాచ్ టాస్ విన్నర్‌కు సిల్వర్ కాయిన్ అలాగే ఫైనాల్ మ్యాచ్ టాస్ విన్నర్‌కు గోల్డ్ కాయిన్ రేవతి జ్యూయలరీ, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కింద ఎలక్ట్రానిక్ బైక్ వల్లభనేని భార్గవ్, బ్యాట్స్ మెన్



ఆఫ్ ది సిరీస్ రూ. 25 వేలుతో పాటు బైసైకిల్ కాసరనేని జస్వంత్, బౌలర్ ఆఫ్ ది సిరీస్ రూ. 25 వేలుతో పాటు బైసైకిల్ గుత్తా కిషోర్, ఫీల్డర్ ఆఫ్ ది సిరీస్ రూ. 25 వేలతో పాటు బైసైకిల్ తాడిబోయిన మహేష్, వికెట్ కీఫర్ ఆఫ్ ది సిరీస్ రూ. 25 వేలుతో పాటు బైసైకిల్ షేక్ ఇంతియాజ్‌లు అందించనున్నట్లు తెలిపారు. మ్యాచ్‌లో పాల్గొన్న క్రీడాకారులకు టీ షర్ట్స్, ట్రాక్స్ అందించడం జరుగుతుందని చెప్పారు. నియోజకవర్గంలో క్రీడాకారులను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో నారా లోకేష్ తాడేపల్లి టౌన్, మంగళగిరి టౌన్ లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయడంతో పాటు వాలీబాల్, క్రికెట్ టోర్నమెంట్లను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. గెలుపు ఓటమిలతో సంబంధం లేకుండా స్నేహ పూర్వకంగా పోటీల్లో పాల్గొనాలని క్రీడాకారులకు నందం అబద్దయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, స్పాన్సర్లు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# సకాలం లో రుణాలు చెల్లించిన వారికి పురస్కారాలు.
## - కుటుంబం ఎదగాలి అంటే అందరూ కష్టపడాలి.



– సకాలంలో డ్వాక్రా రుణాలు చెల్లించిన మహిళలను సన్మానిస్తున్న రీజనల్ హెడ్, మాధురి.



డ్వాక్రా యానిమేటర్లు,మహిళల ను ఉద్దేశించి మాట్లాడుతున్న రీజనల్ హెడ్ మాధురి.

**కర్లపాలెం డిసెంబర్ 9 లక్ష్యం న్యూస్.**

కుటుంబం ఉన్నత స్థాయి కి ఎదగాలి అంటే కుటుంబం లో ప్రతి ఒక్కరూ కష్టపడాలి అని నరసరావుపేట రీజనల్ హెడ్ మాధురి అన్నారు..కర్లపాలెం శ్రీ వాసవి ఆర్య వైశ్య కల్యాణ మండపంలో డ్వాక్రా యానిమేటర్లు ,గ్రూప్ సభ్యుల తో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధురి మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు డ్వాక్రా రుణాల తో పాటు చిన్న యూనిట్ లు వరకే అంకితం కాకుండా ,చిన్న పాటి పరిశ్రమలు వంటివి ఏర్పాటు చేసుకొని యూనియన్ బ్యాంక్ లో రుణాలు తీసుకుంటూ సకాలం లో చెల్లిస్తూ ఉండాలన్నారు.ప్రతి ఒక్కరు తీసుకున్న రుణాలు సకాలం లో చెల్లిస్తే వారికి ,విద్యా, స్వానిధి, ముద్రా, గృహ,వాహన తదితర అవసరమైన వారికి లోన్ లు కూడా మంజూరు చేస్తామని తెలిపారు.అనంతరం ప్రతి నెల 5 లోపు 60000 రూపాయలు రుణాన్ని సకాలం లో కట్టిన వారిని ఉత్తమ గ్రూప్ ల వారిని ఎంపిక చేసి దుశ్శాలువ తో సత్కరించి అభినందించారు.కార్యక్రమంలో కర్లపాలెం యూనియన్ బ్యాంక్ మేనేజర్ కె మానస, బాపట్ల యూ బి ఐ మేనేజర్ కమలాకర్, డ్వాక్రా సి సి లు శివ కోటేశ్వరరావు, రాఘవ,సిబ్బంది భాను,శ్రీనివాసరావు, సందీప్,బి సి పాయింట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# హిందూసమ్మేళనకార్యక్రమం ఏర్పాటులో పాల్గొంటున్న బిజెపినాయకులు

**చిలకలూరిపేట డిసెంబర్ 9 లక్ష్యం న్యూస్**

ఈనెల 13వ తేదీ శనివారం రోజున స్థానిక ఆర్ వి ఎస్ సి వి ఎస్ హై స్కూల్ నందు జరుగుచున్న హిందూ సమ్మేళనం కార్యక్రమం ఏర్పాటులో భారతీయ జనతా పార్టీ చిలకలూరిపేట నాయకులు పల్నాడు జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు పల్నాడు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు నెల్లూరి ఈశ్వర్ రంజిత్ జిల్లా కార్యవర్గ సభ్యులు వరికూటి నాగేశ్వరరావు యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పులుగుజ్జు మహేష్ యువమోర్చా నాయకులు ఫణి చిలకలూరిపేట పట్టణ మైనార్టీ మోర్చ్ అధ్యక్షులు షేక్ మహబూబ్ సుభాని మరియు ఆర్ఎస్ఎస్ కు సంబంధించిన వారు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
బుధవారం 10-12-2025

# తాడేపల్లిలో ఘనంగా
# వైయస్ భారతి జన్మదిన వేడుకలు.



**– వైసిపి ఎస్సీ. సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ప్రకాష్ ఆధ్వర్యంలో వేడుకలు**

**మంగళగిరి డిసెంబర్ 09 ( లక్ష్యం న్యూస్)**

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సతీమణి వైయస్ భారతి జన్మదిన వేడుకలు తాడేపల్లి పట్టణంలోని యానాదుల కాలనీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ప్రకాష్. నిర్వహించారు ముందుగా చిన్నారులతో కేక్ కట్ చేసి వైయస్ భారతికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు .ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. వ్యాపార బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తూ జననేత వైయస్ జగన్ ప్రతి అడుగులోనూ తోడుగా నిలుస్తున్నారని అభినందించారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు వల్లేపు కొండ, పసుపులేటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘం(జెఏసి) ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వినతి



**మాచర్ల ఇంచార్జ్ : 09 డిసెంబర్ (లక్ష్యం న్యూస్)**

సహకార సంఘ (జెఏసి) ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆ సంఘం ఉద్యోగులు మంగళవారం బ్యాంకు మేనేజర్ కరుణాకర్ బాబు, అసిస్టెంట్ మేనేజర్ కొండలు, నరసింహారావుకు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జి.ఓ నెం.36ను వెంటనే అమలుపరిచి, 2019 మరియు 2024 పెండింగ్ లో వున్న వేతన సవరణలు చేయాలని, అప్పటివరకు మధ్యంతర భృతి ఇవ్వాలని,ఉద్యోగులకు చెల్లించే గ్రాట్యుటీ సిలింగ్ 2 లక్షల కంటే పెంచాలని, గ్రాట్యుటీ చట్టాన్ని అమలుపరిచి చట్ట ప్రకారం గ్రాట్యుటీ చెల్లింపు చేయాలన్నారు. సహకార సంఘాలలో పనిచేసే ఉద్యోగులకు కూడా ప్రభుత్వ ఉద్యోగులకు అమలు అయ్యే రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలన్నారు.ఉద్యోగులకు 5 లక్షలకు తక్కువ కాకుండా ఆరోగ్య భీమాను కల్పించి, ఉద్యోగి సర్వీస్ లో మరణిస్తే ఆ కుటుంబం ఆధారము లేకుండా పోతున్నందున ప్రతి ఉద్యోగికి 20 లక్షలు టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించి కుటుంబాలకు భరోసా కల్పించాలిని వారు డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో పిఎసిఎస్ మాచర్ల, సిరిగిరిపాడు, కండ్లకుంట, దుర్గి, పాలువాయి, మంచి. మంచికల్లు కు చెందిన చెన్నయ్య, రామకృష్ణ, ఎస్ బ్రహ్మేశ్వరరావు, రాజసాగర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కోటేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జిల్లా డీఈఓగా ఎల్. చంద్రకళ..



**లివిజయవాడ,డిసెంబర్ 09లక్ష్యం న్యూస్**

విజయవాడలో రాష్ట్ర విద్యాశాఖ డీఈఓల బదిలీలు చేపట్టింది. ఈ మేరకు ఎన్టీఆర్ జిల్లా డీఈఓగా ఎల్. చంద్రకళను నియమించింది. అలాగే కృష్ణా జిల్లా డీఈఓగా యు.వి. సుబ్బారావును బదిలీ చేశారు. పరిపాలనా సమర్థతను పెంచడం, విద్యావ్యవస్థను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ బదిలీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. కొత్త డీఈఓలు త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు...

# నందిగామ లో హెల్మెట్ పై ఏసీపీతిలక్ ఆధ్వర్యంలో అవగాహన

**నందిగామ డిసెంబర్ 9 లక్ష్యం న్యూస్**



పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్ ధరించండి ఇంటికి క్షేమంగా వెళ్ళండి అని హెల్మెట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ తిలక్, సీఐ వైవిల్ నాయుడు పాల్గొన్నారు. నందిగామ ఏసిపి తిలక్, సీఐ వైవిఎల్ నాయుడు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదం జరిగిన సమయంలో ప్రాణ నష్టం జరగకుండా ఉంటుందని, దీన్ని గ్రహించి ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.ఏసీపీ తిలక్ మాట్లాడుతూ హెల్మెట్ లేని సమయంలో ప్రమాదం జరిగితే ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు.చిన్నపాటి నిర్లక్ష్యం కారణంగా విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని, అర్జెంటు అవసరం కూడిన ప్రయాణంలో ఖచ్చితంగా మనతో హెల్మెట్, ద్విచక్ర వాహనం ముందు ఉన్న వారిపై, వెనక కూర్చున్న వారిపై ఉండడం ద్వారా అనుకోని ప్రమాదాల నుంచి మనం తప్పించుకునే అవకాశాలు 100% ఉంటాయని, కాబట్టి విధిగా హెల్మెట్లు ధరించాలంటూ నందిగామ హైవే లో వై జంక్షన్ దగ్గర కార్యక్రమం నిర్వహించారు. వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణం చేసే వారికి గులాబీలు ఇచ్చి ఇలాగే కొనసాగాలని అందరికీ ఆదర్శంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందిగామ ట్రాఫిక్ పోలీసులు, ఎస్ఐ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ సహకారంతో 30 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

**– స్త్రీ శక్తి సంక్షేమం పేరుతో మహిళలకు ఉచితంగా శిక్షణ, కుట్టు మిషన్లు అందిస్తున్న మంత్రి నారా లోకేష్**

**– శిక్షణ పొందిన “75”వ బ్యాచ్ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ**

**– కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేసిన నియోజకవర్గ తెలుగు మహిళలు**

**మంగళగిరి డిసెంబర్ 09 ( లక్ష్యం న్యూస్)**

మానవవనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా మంగళగిరి పట్టణం, రూరల్ మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 30 మంది మహిళలకు మంగళవారం ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేశారు. 75వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన మహిళలకు టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ తెలుగు మహిళలు కుట్టుమిషన్లు అందజేశారు. కుట్టు మిషన్లు అందుకున్న మహిళలు మంత్రి నారా లోకేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ స్త్రీశక్తి సంక్షేమ పేరుతో మంత్రి నారా లోకేష్ మహిళలకు అందిస్తున్న కుట్టు మిషన్లు ఆయా కుటుంబాలకు జీవనోపాధిని అందిస్తున్నాయన్నారు. మంత్రి నారా లోకేష్ సారథ్యంలో మంగళగిరి నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, నియోజకవర్గ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి వింజమూరి ఆశాబాల, మంగళగిరి పట్టణ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఇండ్ల రజనీ, మంగళగిరి మండల తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి అప్పల శాంతి, నియోజకవర్గ అంగన్వాడి సెల్ అధ్యక్షురాలు గడ్డం లక్ష్మీ సామ్రాజ్యం, మంగళగిరి పట్టణ అంగన్వాడి సెల్ అధ్యక్షురాలు సారమేకల మాధవి, మంగళగిరి పట్టణ అంగన్వాడి సెల్ ఉపాధ్యక్షురాలు చెన్నపట్నం సత్య, మహిళా కమిటీ నాయకులు వెలుగోటి అన్నపూర్ణ, ఉడతా లావణ్య, ఆకురాతి జయలక్ష్మి, కేశనం అరుణకుమారి, మీనుగ రామలక్ష్మి, బిట్రా మాధురి, వింజమూరి మంజుల తదితరులు పాల్గొన్నారు.



# సూపరిపాలన బస్సు యాత్ర విజయవంతం కావాలి..

**గుంటూరు సిటీ :డిసెంబర్ 9(లక్ష్యం న్యూస్)**



ఈరోజు గుంటూరు నగరంలో బ్రాడీపేట మెయిన్ రోడ్డు శ్రీ కోదండ రామాలయంలో.. బి. జె. పి. రాష్ట్ర అధ్యక్షులు సి. వి.న్. మాధవ్ చేపట్టిన అటల్ మోడీ జీ.. సుపరిపాలన బస్సు యాత్ర.విజయవంతం.కావాలని కోరుతూ.. భాజపా రాష్ట్రలి లిఅధికార ప్రతినిధి.. దర్శనపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో.. 108 కొబ్బరికాయలు కొట్టి.. సీతారాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వేలాదిమంది విద్యార్థులు మోడీ మాస్కులు పెట్టుకుని.. బస్సు యాత్రకి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా కార్యనిర్వకులు దర్శనపు శ్రీనివాస మాట్లాడుతూ.. పివిఎన్ మాధవ్ గారు చేపట్టిన అటల్ మోడీ జీ సుపరిపాలన బస్సు యాత్ర పేరుతో.. రాష్ట్రవ్యాప్తంగా భారతరత్న ఈ దేశ ప్రజలందరూ గౌరవించే గొప్ప నేత...మాజీ ప్రధానమంత్రి వర్యులు అటల్ బీహార్ వాజ్ పాయి గారి విగ్రహాలు ఏర్పాటు చేయటం..ఆంధ్రప్రదేశ్ ప్రజల అదృష్టంగా.భావిస్తున్నట్టు దర్శనపు శ్రీనివాస్ తెలిపారు.. పివిఎన్ మాధవ్ గారు రాష్ట్ర అధ్యక్షులు అయిననాటి నుండి.. రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ నాయకత్వం ఎంతో ముందుకు వెళ్తుందని.. మాలాంటి పేద వర్గాలకు.. కీలకమైన పదవులు కట్టబెట్టి.. నాయకులుగా తయారు చేస్తున్నారని అన్నారుఅదేవిధంగా భారత మాజీ ప్రధాని వాజపాయి గారు దేశంలో మూడు పర్యాయాలు.. ప్రధానిగా బాధ్యతలు చేపట్టారని.. 1996లో 13 రోజులు.. 1998 టు 1999.. 13 నెలలు.. ఆ తరువాత 1999 నుండి. 2004 వరకు.. పూర్తిస్థాయి ప్రధానిగా భారతదేశాన్ని పాలించారన్నారు. అదేవిధంగా భారతదేశానికి 10వ భారత ప్రధానిగా వాజపాయి గారు ఉన్నారని.. బిజెపి పార్టీ వ్యవస్థాపక సభ్యులుగా.. 1939వ సంవత్సరంలో ఆర్ఎస్ఎస్ స్వయంసేవకుగా. భారతదేశానికి ఎంతో సేవ చేశారని.. శ్రీనివాస్ తెలిపారు..అదేవిధంగా 2015లో అటల్ బిహారీ వాజ్పేయి గారికి.. భారతరత్న అవార్డు ఇచ్చి దేశ ప్రజలందరూ కూడా ఆయనని గౌరవించే విధంగా.. భారత ప్రభుత్వం ఎనలేని గౌరవాన్ని వాజ్పేయి గారికి ఇచ్చింది న్నారుఇలాంటి గొప్ప వ్యక్తిని.. పివిఎన్ మాధవ్ గారి నేతృత్వంలో మరోసారి ఆంధ్రప్రదేశ్ ప్రజలు



గుర్తుంచుకోవాల్సిందిగా.. ప్రతి జిల్లాలో ఆయన విగ్రహాలు పెట్టటం.. భావితరాలకు.. ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకోవటానికి నిదర్శనమని.. దర్శనపు శ్రీనివాస్ తెలిపారు.. మరియు ముఖ్యంగా మాధవ్ గారు చేపట్టిన ఈ బస్సు యాత్రలో.. ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అందరూ పాల్గొని.. వర్గీకరణ చేసిన బిజెపి పార్టీ ప్రభుత్వానికి.. కృతజ్ఞతగా తమ జాతి ప్రజలు ఉండాలని.. ఆంధ్రప్రదేశ్లో ఉన్న ఎంఆర్పిఎస్ శ్రేణులకు దర్శనపు శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు..ఈ పూజా కార్యక్రమంలోగుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరు తిరుపతి రావు పాల్గొని.. గుంటూరు నగరంలో అదేవిధంగా అమరావతి రాజధానిలో.. పివిఎన్ మాధవ్ గారి నేతృత్వంలో.. భారీ ఎత్తున వాజపాయె గారి విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నట్లు.. మీడియాకు తెలిపారు..అటల్ బీహార్ వాజపాయె గారు ఒక వ్యక్తి కాదు.. ఆయన ఈ దేశానికి ఒక శక్తి అని.. కాంగ్రెస్ పార్టీ దుర్మార్గపు పాలనలో.. ఈ దేశం ఎంతో వెనుకబడిందని.. వాజపాయె గారి పాలనలోఅలాగే మోడీ గారి పాలనలో.. ఈ దేశం ఎంతో అభివృద్ధి చెందుతూ ఉందని.. తిరుపతి రావు గారు తెలిపారు...గుంటూరు జిల్లాలో ఇంత పెద్ద కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన దర్శనపు శ్రీనివాసుని.. అభినందిస్తున్నట్లు తిరుపతిరావు తెలిపారు.. ఈ కార్యక్రమంలో వందలాదిమంది విద్యార్థులతో పాటు భారతీయ జనతా పార్టీ జిల్లా నేతలు..

జిల్లా ప్రధాన కార్యదర్శులు బజరంగ్ రామకృష్ణ
దేశ సత్యనారాయణ
తోట శ్రీనివాస్.
సీనియర్ నాయకులు టివి రావు.
కొత్తూరు సుబ్బారావు.
కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి. సుబ్బారావు.
కార్యదర్శులు నారాయణరెడ్డి.
సురేష్ జైన్.
శివయ్య.
ఉపాధ్యక్షులు మేరీ సరోజిని.
విమలా దేవి.
అప్పిశెట్టి రంగా.
ఇంకా జిల్లా నేతలు
కార్యకర్తలు
ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఎంఏఎం కళాశాల ప్రాంగణంలో యువజనోత్సవ పోటీలు



**నరసరావుపేట డిసెంబర్ 09 (లక్ష్యం న్యూస్)::**

యువజన సర్వీసుల శాఖ పల్నాడు జిల్లా వారి ఆధ్వర్యములో ఈరోజు స్థానిక కేసానుపల్లిలోని ఎం ఏ ఎం కళాశాల నందు జిల్లా స్థాయి యువజనోత్సవ పోటీలకు ఎం ఏ ఎం విద్యాసంస్థల అధినేత మేదరమెట్ల రామశేషగిరిరావు, అధ్యక్షత వహించటం జరిగినది. ఈ యువజనోత్సవాలలో ముందుగా స్వామి వివేకానంద పటముకు పూల మాలలు వేసి పుష్పంజలి ఘటించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మేదరమెట్ల రామ శేషగిరి రావు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా స్టూడెంట్స్లో దాగి ఉన్నటువంటి నిగూఢంగా ఉన్నటువంటి అనేక సామర్థ్యాలను బయటకు తీయటమే ఇలాంటి కార్యక్రమాలు ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు.అంతేకాకుండా స్టూడెంట్స్ కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా కరెక్యులర్ యాక్టివిటీస్ తో పాటు కో కర్యులర్ యాక్టివిటీస్ డెవలప్ చేసినప్పుడు స్టూడెంట్ లో ఆల్ రౌండ్ డెవలప్మెంట్ అనేది ఏర్పడుతుందని అన్నారు. వివేకానంద జయంతి పురస్కరించుకొని ప్రతి సంవత్సరం యూత్ ఫెస్టివల్ జరుగుతూ ఉంటాయని యొక్క యూత్ ఫెస్టివలలో మతసామరస్యం స్నేహభావాలు పెంపొందించుకోవడం ప్రతి ఒక్కరూ వారి యొక్క వ్యక్తిగత విషయాలను వ్యక్తపరచుకోవడం ఒకే ప్రదేశంలో చేరి యూత్ ఫెస్టివల్




యొక్క ఉద్దేశమని యొక్క యూత్ ఫెస్టివల్ లో జిల్లా వ్యాప్తంగా సెలెక్ట్ అయిన వారిని రాష్ట్రవ్యాప్తంగా పంపిస్తారని రాష్ట్రవ్యాప్తంగా సెలెక్ట్ అయిన వారిని జాతీయ స్థాయిలో పంపిస్తూ జనవరి 12 తారీఖున నేషనల్ ఢిల్లీలో జరిగే యువజన ఉత్సవాలు ఉత్సవాలకు ఇప్పటినుంచే ఎంపిక చేస్తారని ఇందులో భాగంగా ఈరోజు నరసరావుపేట మండలం కేసనపల్లి లో గల ఎంఏఎం కళాశాలలో పల్నాడు జిల్లాకు సంబంధించి యూత్ ఫెస్టివల్ సెలబ్రేషన్ జరుపుతుందని యొక్క పోటీలలో ఏడు ఈవెంట్స్ ని నిర్వహిస్తామని తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమములో శ్రీమతి బి రాధిక మేనేజర్ యువజన సర్వీసుల శాఖ వారు మాట్లాడుతూ యువత తమ శక్తితో జీవితములో ఎదగాడానికి వినియోగించుకొని ఉన్నత శిఖరాలను చేరాలని తెలిపారు.మరియు ఎంత పెద్ద పనైన క్రమ పద్ధతిలో కష్ట పడి చేస్తే ఆ పనిని వెంటనే సాధించవచ్చునని అన్నారు.

ఈ ఈవెంట్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రైసులు డిస్ట్రిబ్యూటర్ఈవెంట్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రైజెస్ బ్యూట్ డిస్ట్రి బ్యూట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఏఎం కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య పృథ్వీరాజ్, ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ మంచినేని ప్రసాద్ రావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బండ్లమూడి రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# కర్లపాలెం మండలం లో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ విస్తృత పర్యటన..



ఆర్ ఎస్ కె లో వ్యవసాయ అధికారి సుమంత్ తో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.



గోనె సంచులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.



మార్కెట్ లోని చేపలు విక్రయించే వ్యాపారిని అడిగి వివరాలు తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.

– పలు ప్రభుత్వ కార్యాలయాలు తనిఖీ.
– చిరు వ్యాపారులను సమస్యలను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.
– రైతులకు గోనె సంచులు ఉచితంగా అందిస్తాం. కలెక్టర్ వినోద్ కుమార్..

కర్లపాలెం డిసెంబర్ 9 లక్ష్యం న్యూస్.

రైతు సేవ కేంద్రాలలో ధాన్యం విక్రయించే వారికి గోనె సంచులు ఉచితంగా ఇస్తాం, రైతులే సంచులు తెచ్చుకుంటే డబ్బులు ఇస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ స్పష్టం చేశారు. కర్లపాలెం మండలం కర్లపాలెం , యేట్రవారిపాలెం , సమ్మెటవారిపాలెం గ్రామాలలో కలెక్టర్ మంగళవారం విస్తృతంగా పర్యటించారు. వివాదాస్పదమైన ప్రభుత్వ భూమిని పరిశీలించారు. కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్ లలో కలియతిరిగారు. వ్యాపారాలు బాగానే సాగుతున్నాయా అంటూ చిరు వ్యాపారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చేపలు ఎక్కడ పట్టుకుంటారు, విక్రయించడంలో ఇబ్బందులు, సమస్యలు, ఎంత ఆదాయం వస్తుదంటూ ఆరా తీశారు. ఇప్పటికీ ఖాళీగా ఉన్న దుకాణాలను ఆసక్తిగా ఉండే అర్హులైన వారికి కేటాయించాలన్నారు. అనంతరం గ్రామ సచివాలయం, రైతు సేవ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం పంట సాగు చేసిన రైతులు ఎట్టి పరిస్థితుల్లో నష్టపోరాదనే ఉద్దేశంతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. పండించిన వరి పంట కోత ముగియగానే ఎక్కడ విక్రయిస్తారు,ఎంత డబ్బులు వస్తాయని రైతులతో మాట్లాడారు. బయట మార్కెట్లో ఉన్న ధరపై ఆరా తీశారు. అంతకంటే ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని, రైతు సేవ కేంద్రాలకు వచ్చి మీ ధాన్యాన్ని అమ్ముకోవచ్చని రైతులకు సూచించారు. ధాన్యం ఆరబెట్టుకోవడానికి టార్పాలిన్ పట్టపట్టాలను ప్రభుత్వమే ఇస్తుందన్నారు. ధాన్యం తెచ్చుకోవడానికి గోనె సంచులు ఉచితంగా ఇస్తామన్నారు. గోనె సంచులు మీరే తెచ్చుకుంటే అందుకు డబ్బులు ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. రైతు సేవ కేంద్రాల వద్ద వాహనాలు అందుబాటులో ఉన్నాయని, రవాణా ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఆర్ ఎస్ కె లో సిద్ధంగా ఉన్న 1,233 గోనె సంచులను ఆయన పరిశీలించారు. రైతులకు వాటిని చూపించి, మీకోసమే సిద్ధంగా ఉన్నాయని వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకుని మేలు పొందాలని కోరారు. ఆయన వెంట ఆర్డిఓ పి. గ్లోరియా, పౌరసరఫరాల సంస్థ డిఎం శ్రీలక్ష్మి, మండల తహసిల్దార్ షాకీర్ పాషా, ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు, మండల వ్యవసాయ శాఖ అధికారి సుమంత్ కుమార్, కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నేషనల్ ఓపెన్ కరాటే నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ లో బ్లాక్ బెల్ట్ సాధించిన ఎంఏఎం కళాశాల విద్యార్థి

– అభినందనలు తెలిపిన ఎం ఏ ఎం విద్యాసంస్థల అధినేత మేదరమెట్ల శేషగిరిరావు




**నరసరావుపేట డిసెంబర్ 09 (లక్ష్యం న్యూస్)::**
ఎన్టీఆర్ మున్సిపల్ ఇండోర్ స్టేడియం, గుంటూరు లో ఈ నెల 7వ తేదీన నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ -2025 నిర్వహించడం జరిగింది. ఈ కాంపిటీషన్లో ఎం.ఏ.ఎం లా కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నటు వంటి రామావత్ అనిల్ మెన్స్ కు మిటీ విభాగంలో బ్లాక్ బెల్ట్ కేటగిరీలో నేషనల్ లెవెల్ లో ఫస్ట్ ప్లేస్ సాధించటం జరిగింది. ఇంతటి ప్రతిభ కనబరిచినటువంటి రమావత్ అనిల్ ను కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరి రావు మరియు కళాశాల డైరెక్టర్ దరువురి శ్రావ్య పృధ్వి రాజు రమావత్ అనిల్ ను అభినందించడం జరిగింది. అంతేకాకుండా కరెక్యులర్ యాక్టివిటీస్ తో పాటుగా కోకరిక్యులర్ యాక్టివిటీస్ లో కూడా ప్రతిభ కనపరిచే విధంగా ప్రోత్సహిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కందులు వీర బ్రహ్మం ని కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు.ద

# మారాటా ల సమస్యలుపరిష్కరించాలి.



**గుంటూరు సిటీ: డిసెంబర్ 9(లక్ష్యం న్యూస్)**
టిడిపి ప్రధాన కార్యాలయం మంగళగిరి నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని కలిసి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని 8 లక్షల మంది మరాఠా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ముఖ్యమంత్రి గారికి మరాఠా రాష్ట్ర సంఘం – ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు శ్రీ మరాఠా వెంకట్ సోమాజీ గారు సవివరంగా వివరించడం జరిగింది.

వివరించిన అంశాలు :

1. ఆంధ్ర రాష్ట్ర రాజధాని ప్రాంతం నందు శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ భారీ విగ్రహావిష్కరణకు విగ్రహ ఏర్పాటు.
2. కుల ధ్రువీకరణ పత్రాలు పొందే విషయంలో మరాఠాలు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు పరిష్కారం.
3. మరాఠాలను ఓబీసీలో చేర్చుటకు సంపూర్ణ మద్దతు.
4. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుని తిరుపతిలో రెండెకరాలతో మరాఠా ధర్మశాల ఏర్పాటు కు స్థలం కేటాయింపు.
5. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మరాఠా డెవలప్మెంట్ కార్పొరేషన్ బోర్డ్ ఏర్పాటు.
6. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు మరాఠా భవన్, స్టూడెంట్ హాస్టల్ ఏర్పాటుకు మద్దతు.
7. గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణకు ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా త్వరితగతిన అనుమతులు ఇచ్చే విధంగా విన్నపం.
8. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి యందు శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ థీమ్ పార్క్ మరియు మ్యూజియం ఏర్పాటు కు మరియు నిధుల ఏర్పాటు.

తదితర అనేక మరాఠా సమస్యలను లిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ సమావేశంలో శ్రీ మరాఠా వెంకట్ సోమాజీ గారు, శ్రీ వసంత రావు జాదవ్ గారు, శ్రీ దీపక్ పవార్ గారు, శ్రీ సాయిరాజ్ గారు తదితర మరాఠా నాయకులు పాల్గొన్నారు.
మీ మరాఠా వెంకట్ సోమాజీ అధ్యక్షులు,
మరాఠా రాష్ట్ర సంఘం – ఆంధ్రప్రదేశ్ రిజిస్టర్డ్.

# సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన డిసిసి ప్రెసిడెంట్ అలెగ్జాండర్



**నరసరావుపేట డిసెంబర్ 09 (లక్ష్యం న్యూస్)::**
కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించి పల్నాడు జిల్లా అధ్యక్షులు గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్ మరియు కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ భార్య ఈమె. 1991 లో రాజీవ్ గాంధీ హత్య తరువాత కాంగ్రెస్ నాయకులు ఆమెను ప్రధాని పదవి తీసుకోమని అడుగగా ఆమె నిరాకరించారు. 1997 లో రాజకీయ రంగ ప్రవేశం చేసిన సోనియా 1998 లో కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షురాలిగా ఎన్నికయారు. 2004 నుంచి సోనియా గాంధీ లోక్‌సభ లోని యునైటెడ్ ప్రొగ్రెసివ్ ఎలియన్స్ కు అధ్యక్షురాలిగా వ్యవహరిస్తున్నారు. సెప్టెంబరు 2010 లో వరుసగా నాలుగోసారి కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షురాలిగా ఎంపికవడంతో 125 ఏళ్ళ చరిత్రగల కాంగ్రెస్ పార్టీకి అతి ఎక్కువ కాలంలో అధ్యక్షురాలిగా వ్యవహరించిన వారిగా ఆమె చరిత్ర సృష్టించారు. ఆమె విదేశీయురాలు కావడం ఎన్నో వివాదాలకు కారణమైయ్యారు. బోఫోర్స్ కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొన్నారు. విధేయతకు, మౌనానికి, ఎవరినీ నొప్పించకుండా, ఒప్పించి పటిష్టమైన నిర్ణయాలు తీసుకోవటానికి ఆమె ప్రసిద్ధి. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎస్ ఎం బాషా, పిసిసి డెలిగేట్ సీదా కృష్ణ రావ్, చుండి కొండలరావ్, మొలత్రాటి ప్రవీణ్, అడ్వకేట్ కరీం భాష, అడ్వకేట్ సునీల్ సింగ్, బక్కా బ్రహ్మయ్యా, బాబీ, శేఖర్, సుభాని, ప్రసాద్, అడ్వకేట్ కిషోర్, అడ్వకేట్ కోటేశ్వర రావ్, దేవానంద్, రాంబాబు, కిరణ్(బుల్లి), నాగార్జున, ఖాజా, ఇంతియాజ్, రఫీ, కాంగ్రెస్ అభిమానులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీలో పదవులు పొందిన వారికి మాజీ ఎమ్మెల్యే సత్కారం.



**తెనాలి డిసెంబరు 9( లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో)**
వైసీపీలో పదవులు పొందిన వారికి తెనాలి మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జి అన్నాబత్తుని శివకుమార్ మంగళవారం పార్టీ కార్యాలయంలో శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి పని చేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. షేక్ జాకీరా, నాగూర్ బి ,మార్పు ఇందిరా ప్రియదర్శిని, బచ్చు రాఘవరావు పదవులు పొందిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ ఎంతో నమ్మకంతో తమకు ఈ పదవులు ఇచ్చిందని, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని వారు అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో, అక్కి దాసు కిరణ్ కుమార్, కాకి దేవ సహాయం, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం




ప్రతి మనిషి మనిషిగా జీవించడానికి కొన్ని హక్కులు ఉండాలి. ఇందులో జాతి, భాష, కుల, మతాలకతీతంగా మనిషిగా జీవించే హక్కు కలిగి ఉండడమే ప్రధాన ఉద్దేశ్యం. అలాంటి మానవ హక్కుల దినాన్ని 10 డిసెంబర్ 1948న ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. అప్పటినుండి ప్రతిసంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా డిసెంబరు 10వ తేదీ ని అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవంగా జరుపుకుంటున్నారు. వివక్షత లేనటువంటి మానవ సమాజ నిర్మాణమే ఈ అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవ లక్ష్యం. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం డిసెంబరు 10న ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారు. ఐదేళ్ళకోసారి అమెరికా సంయుక్త రాష్ట్రాలు మానవ హక్కులకు సంబంధించినవారికి ఇచ్చే పురస్కారం, అలేగా అత్యున్నత నోబెల్ బహుమతి అందుకున్నవారిని ఈరోజున సత్కరిస్తారు. 1948, డిసెంబరు 10న ఐక్యరాజ్య సమితి విశ్వమానవ హక్కుల ప్రకటన చేసింది. అందువల్ల డిసెంబర్ 10వ తేదీని అంతర్జాతీయ మానవహక్కుల దినంగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకొంటారు. మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడంకోసం కోర్టులతోపాటు మానవ హక్కుల కమిషన్‌లు ఏర్పాటుచేయబడ్డాయి. భారతదేశంలో ..క్రీ.శ.1215లో ఇంగ్లండ్ అప్పటి రాజు జాన్ విడుదల చేసిన 'మాగ్నా కార్టా' మొట్టమొదటి మానవ హక్కుల ప్రకటన నుండే భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు రూపొందాయి. 1993లో రూపొందిన మానవ హక్కుల పరిరక్షణ చట్టం 1994, జనవరి 8నుండి అమలులోకి వచ్చింది.



కృష్ణా జిల్లా విద్యాశాఖ అధికారిగా యువి.సుబ్బారావు

# నోబెల్ బహుమతి వ్యవస్థాపకుడు, స్వీడిష్ రసాయన శాస్త్రవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్



– నేడుఆయన వర్ధంతి –నోబెల్ పురస్కారం ఈయన పేరుమీదన స్థాపించబడింది

ఆల్‌ఫ్రెడ్ బెర్నార్డ్ స్వీడిష్ రసాయన శాస్త్రవేత్త, ఇంజనీరు, ఆవిష్కారకుడు, మిలిటరీ ఆయుధాల తయారీదారు, డైనమైట్ ఆవిష్కారకుడు. ఒక పాత ఇనుము, స్టీల్ మిల్లును తీసుకొని బొఫోర్స్ అనే మిలిటరీ ఆయుధాలను తయారు చేసే కంపెనీ స్థాపించాడు. ఈయన ఆఖరి వీలునామాలో నోబెల్ బహుమతి స్థాపన కొరకు చాలా పెద్ద మొత్తంలో ధనాన్ని కూడగట్టాడు. కృత్రిమ మూలకము నోబెలియం ఇతని పేరు మీదుగా నామకరణం చేసారు. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ మూడవ సంతానం. ఈయన స్వీడన్ దేశంలోని స్టాక్‌హోంలో అక్టోబర్ 21 1833లో జన్మించాడు.ఆల్ఫ్రెడ్ తండ్రి ఇమాన్యుయెల్ ఇంజనీరు. తరువాత ఇతని కుటుంబంతో 1842లో సెయింట్ పీటర్స్‌బర్గ్ చేరుకున్నాడు.ఆల్ఫ్రెడ్ రసాయన శాస్త్ర అధ్యయనం ప్రొఫెసర్ నికోలాయ్ నికోలవిచ్ జినిన్ వద్ద ప్రారంభించాడు. నేడు భౌతిక, రసాయన, వైద్య, శాంతి విభాగం శాస్త్రాలలోనే కాకుండా... సాహిత్యం, శాంతి రంగాల్లో విశేష కృషి చేసిన వారికి అందిస్తున్న ప్రపంచ ప్రఖ్యాత నోబెల్ పురస్కారం ఈయన పేరుమీదన స్థాపించబడింది. డిసెంబర్ 10, 1896, సన్రీమో, ఇటలీలో మరణించారు. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ 1895 నాటి వీలునామా ప్రకారం 1901లో ఈ పురస్కారం ప్రారంభించబడింది (నోబెల్ మరణించిన 5 సంవత్సరాల తరువాత). ఆల్‌ఫ్రెడ్ నోబెల్ గౌరవార్ధం ఆర్థిక బహుమతి మటుకు 1969 నుండి బ్యాంక్ ఆఫ్ స్వీడన్ ద్వారా ఇవ్వడం జరుగుతోంది. నోబెల్ శాంతి బహుమతి ను మాత్రము నార్వే రాజదానీ ఓస్లో లో ప్రదానం చెస్తారు ఈ ఆరు బహుమతులు అత్యధిక పారితోషికంతో పాటు పేరు ప్రఖ్యాతలకు నిదర్శనం. ప్రతీ సంవత్సరం, ఒక్క శాంతి బహుమానం తప్ప మిగతా ఐదు బహుమతులు నోబెల్ వర్ధంతి అయిన డిసెంబరు 10 నాడు, స్టాక్‌హోంలో ఇవ్వబడతాయి. వివిధ రంగాలలో విశేషమైన కృషి, పరిశోధనలు చేసిన, విప్లవాత్మక విధానాలు, పరికరాలతో శాస్త్రాన్ని ముందంజ వేయించిన, మానవ సమాజానికి ఆ శాస్త్రంతో అత్యంత సహాయాన్ని అందించిన వ్యక్తులకు, సంస్థలకు శాంతి బహుమతి మాత్రమే ఇవ్వబడుతుంది.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO

